నవభూమి
హైదరాబాద్
07 సెప్టెంబర్,2025 ఆదివారం|పేజీలు:10
www.epaper.navabhoomi.in




# నిమజ్జనం

- నిమజ్జనోత్సవంలో సీఎం రేవంత్ రెడ్డి..ఏర్పాట్లను స్వయంగా పరిశీలన
- ఎలాంటి భద్రతలేకుండా, సాదాసీదాగా ఎన్టీఆర్ మార్గ్‌కు సీఎం
- 45 ఏళ్లల్లో నిమజ్జన కార్యక్రమానికి ఏ ముఖ్యమంత్రి రాలేదన్న కమిటీ

**హైదరాబాద్-నవభూమి:** ఎలాంటి హంగు లేదు.. ఆర్భాటమూ లేదు. పోలీసుల హడావుడీ లేదు. కాన్వాయ్ లేదు.. ఎప్పుడూ వెంట ఉండే భద్రతా సిబ్బందీ లేరు.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సాదాసీదాగా, ఓ సామాన్యుడిలా, వేలమంది భక్తజనంలో తానొకరు అన్నట్లుగా హుస్సేన్‌సాగర్ తీరంలో నిమజ్జన కార్యక్రమానికి విచ్చేశారు. 'గణపతి బప్పా మోరియా' అంటూ నినదించి భక్తుల్లో ఉత్సాహాన్ని రెట్టింపు చేశారు. ఖైరతాబాద్ మహా గణపతి నిమజ్జనం అనంతరం సాయంత్రం 4:15 గంటలకు మూడు వాహనాలతో ఖైరతాబాద్ ఫ్లైఓవర్ మీదుగా రేవంత్ ఎన్టీఆర్ మార్గ్‌కు చేరుకున్నారు. సీఎం కనిపించడంతో అక్కడ నిమజ్జనాన్ని వీక్షించేందుకు వచ్చిన భక్తులు సంభ్రమాశ్చర్యాలకు గురయ్యారు. రేవంత్ సింపుల్‌గా, తమలో ఒకరిగా పక్కనే ఉండటాన్ని చూసి ఆయన్ను భక్తులు ఫొటోలు తీశారు. ఆయనతో సెల్ఫీలు దిగేందుకు పోటీపడ్డారు. తొలుత.. వాహనం దిగగానే రేవంత్, అక్కడ.. కుమారుడితో నిల్చున్న ఓ మహిళకు అభివాదం చేశారు. ఆ బాలుడికి షేక్‌హ్యాండ్ ఇచ్చారు. క్రేన్ నంబరు-4 వద్దకు చేరుకొని నిమజ్జనం జరుగుతున్న తీరును పరిశీలించారు. హైదరాబాద్ కలెక్టర్ హరిచందన హుస్సేన్‌సాగర్ తీరాన ఏర్పాట్లు, నిమజ్జనం జరుగుతున్న తీరును ఆయనకు వివరించారు. ఎన్టీఆర్‌మార్గ్ నుంచి భక్తులను పలకరిస్తూ.. వారికి అభివాదం చేస్తూ, కొందరితో కరచాలనం చేస్తూ, సెల్ఫీలు దిగుతూ సచివాలయం ముందు నుంచి తెలుగుతల్లి ఫ్లై ఓవర్ వద్దకు చేరుకున్నారు. అక్కడే స్వాగత వేదిక ఏర్పాటు చేసిన భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ సమితి నిర్వహకులు వేదిక మీదకు సీఎంను ఆహ్వానించారు. వేదిక మీదకు చేరిన రేవంత్‌ను భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ సమితి నిర్వాహకులు గణనాథుడి కండువా వేసి సన్మానించారు. వేదికపై నుంచి రేవంత్, భారీగా తరలివచ్చిన భక్తులకు అభివాదం చేశారు. గడిచిన 45ఏళ్లలో గణేశ్ నిమజ్జన కార్యక్రమానికి ఏ సీఎం రాలేదని, ఉత్సవ సమితి వేదికపైకి వచ్చిన మొట్టమొదటి సీఎం రేవంత్ అని భాగ్యనగర ఉత్సవ సమితి నిర్వాహకులు ప్రకటించారు. జై బోలో గణేశ్ మహారాజ్‌కీ' అంటూనే 'సీఎం రేవంత్ రెడ్డికి జై' అంటూ నిర్వాహకులు నినదించగా.. సీఎం వారించారు. భక్తులను ఉద్దేశించి మాట్లాడాలంటూ నిర్వాహకులు కోరగా ఆయన సుముఖత వ్యక్తం చేయలేదు. వేదిక మీద నుంచే గణపతి బప్పా మోరియా అంటూ నినదించారు. నిమజ్జనానికి ఏమైనా ఇబ్బందు లున్నాయా? అని ఉత్సవ సమితి నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. హుస్సేన్‌సాగర్‌లో ఎన్టీఆర్‌మార్గ్, ట్యాంక్‌బండ్, నెక్లెస్ రోడ్డులో నిమజ్జన కార్యక్రమంలో నిమగ్నమైన సిబ్బందిని సీఎం అభినందించారు. నిమజ్జనాలు పూర్తయ్యే వరకు అదే స్ఫూర్తితో పని చేయాలని సూచనలు చేశారు. గత ఏడాది జరిగిన నిమజ్జనోత్సవానికి కూడా రేవంత్ హాజరయ్యారు. అప్పట్లో ఖైరతాబాద్ మహా గణపతి నిమజ్జనం జరగడానికి ముందే ఏర్పాట్లను పరిశీలించి.. క్రేన్ల ఆపరేటర్లతో మాట్లాడారు. ఈ సారి అందుకు భిన్నంగా సీఎం రేవంత్‌రెడ్డి ఖైరతాబాద్ మహా గణపతి నిమజ్జనం పూర్తయ్యిన తర్వాత వచ్చారు.




# సజావుగా శోభాయాత్ర

## అన్ని ఏర్పాట్లు చేసిన రేవంత్ సర్కార్

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి సెప్టెంబర్ 6 :** గ్రేటర్ లో నిమజ్జనానికి సర్వం సన్నద్ధం 48 గంటలు ... యంత్రాగం హై అలెర్ట్ 303 కిలోమీటర్ల రోడ్డు మార్గంలో సజావుగా శోభాయాత్ర జరిగేలా ఏర్పాట్లు పూర్తి 3 షిఫ్ట్ లలో స్వచ్ఛత కార్యక్రమాలు ... 25 ఐ 7 గంటలు విధుల్లో 15 వేలకు శానిటేషన్ సిబ్బంది రోడ్డు సేఫ్టీ డ్రైవ్ లో భాగంగా ఊరేగింపు జరిగే మార్గాలలో రోడ్లకు మరమ్మతులు పూర్తి హుస్సేన్ సాగర్ చుట్టూ నిమజ్జనం సాఫీగా, వేగంగా జరిగేలా 11 పెద్ద క్రేన్ లతో సహా 40 క్రేన్ లు ఏర్పాటు - బాహుబలి క్రేన్ పాయింట్ 4 వద్ద ఖైరతాబాద్ మహాగణపతి నిమజ్జనం

ఊరేగింపు జరిగే మార్గాలలో ఏర్పాటు చేసిన గార్బేజి పాయింట్ లలోనే చెత్తను వేయాలి. చిన్న కలర్ పేపర్ ముక్కలు శోభాయాత్రలో వాడకండి భక్తులు, ప్రజలకు కమిషనర్ విజ్ఞప్తి గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఈనెల 6 న జరిగే గణేష్ నిమజ్జన కార్యక్రమం

సురక్షితంగా,ఎకో ఫ్రెండ్లీ విధానంలో సాఫీగా జరిగేలా జీహెచ్ఎంసీ ఇప్పటికే అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి పూర్తి సన్నద్ధంగా ఉంది. నిమజ్జనం ముగిసే వరకూ జిహెచ్ఎంసి, పోలీస్, సమన్వయ శాఖలు హై అలెర్ట్ గా ఉండనున్నాయి. ఆధ్యాత్మిక వాతావరణంలో భక్తి శ్రద్ధలతో నిమజ్జనం ప్రశాంత వాతావరణంలో జరిగేలా చూసేందుకు పోలీస్, రెవెన్యూ, ఎలక్ట్రిసిటీ, హెచ్ఎంటిఏ,జలమండలి, ట్రాఫిక్ పోలీస్ , ఆర్ అండ్ బి, హైడ్రా, వైద్య ఆరోగ్య, పర్యాటక, సమాచార శాఖ లను సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతుంది.

**72 కృత్రిమ కొలనుల ఏర్పాటు**

గ్రేటర్ హైదరాబాద్ నగరంలో 20 ప్రధాన లేక్ లతోపాటు జిహెచ్ఎంసి ఆధ్వర్యంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన 72 కృత్రిమ కొలనులలో నిమజ్జనం కోసం ఏర్పాట్లు చేశారు. దీనివల్ల ట్రాఫిక్ ఇబ్బందులు దూరం అవ్వడంతో పాటు భక్తులకు సౌలభ్యంగా ఉంటుంది.
ప్రధాన జలవనరుల పై ఒత్తిడి తగ్గనుంది.

**134 స్థిర క్రేన్ లు, 259 మొబైల్ క్రేన్లు**

ఒక బాహుబలి క్రేన్, 10 పెద్ద క్రేన్ లు సహా హుస్సేన్ సాగర్ చుట్టూ మొత్తం 20 క్రేన్ లు ఏర్పాటు చేశారు. ఫలితంగా కీలకమైన ఈ హుస్సేన్ సాగర్ లో నిమజ్జనం వేగంగా, స్మూత్ గా జరగనుంది. బాహుబలి క్రేన్ నెంబర్ 4 ద్వారా ఖైరతాబాద్ మహా గణేష్ విగ్రహం నిమజ్జనం చేయనున్నారు.

**సురక్షిత నిమజ్జనంకు ప్రాధాన్యత**

నిమజ్జన పాయింట్ ల వద్ద అవాంఛనీయ ఘటనలు జరగకుండా హైడ్రా, పర్యాటకశాఖ సమన్వయంతో హుస్సేన్ సాగర్ లో 9 బోట్లను, డీఆర్ఎఫ్ టీం లను, 200 గత ఈతగాళ్లను సిద్ధంగా ఉంచారు. పోలీసు సహకారంతో 13 కంట్రోల్ రూమ్ లో ఏర్పాటు చేశారు. సజావుగా ఊరేగింపు జరిగేలా 303 కిలో మీటర్ల మార్గం సంసిద్ధం

303.3 కిలోమీటర్ల మేర ప్రధాన ఊరేగింపు మార్గంలో



గణేష్ విగ్రహాల నిమజ్జన శోభాయత్రం సజావుగా జరిగేందుకు 160 గణేష్ యాక్షన్ టీం లను జీహెచ్ఎంసీ డిస్ప్లాయ్ చేసింది. ఇప్పటికే ఈ మార్గంలో జీహెచ్ఎంసీ రోడ్ల మరమ్మత్తులు పూర్తి చేసింది. శోభాయాత్రకు అనువుగా ఎలక్ట్రిసిటీ,కేబుల్ వైర్ లను సరిచేసింది.
చెట్ల కొమ్మలు తొలగించింది.స్వచ్ఛతకు పెద్దపీట
నిమజ్జన కార్యక్రమంలో స్వచ్ఛతకు పెద్దపీట వేసేలా 15 వేల మంది శానిటేషన్ వర్కర్స్ ను మూడు షిఫ్టులలో పని చేస్తున్నారు. వినాయక చవితి ప్రారంభం ఇప్పటి వరకూ 125 జేసీబీ లు, 102 మినీ టిప్పర్ లు ఉపయోగించి 10,500 మెట్రిక్ టన్నుల కు పైగా అధిక వ్యర్థాలను సేకరించి జవహర్ నగర్లోని ప్రాసెసింగ్ సెంటర్ కు తరలించారు. గణేష్ ప్రతిమల నిమజ్జనం జరిగే ప్రదేశాలలో 39 మొబైల్ టాయిలెట్స్ ఏర్పాటు చేశారు.
విద్యుత్ జిగేల్‌లు.నిమజ్జనం జరిగే ప్రదేశాలతో పాటు ఊరేగింపు జరిగే మార్గంలో మొత్తం 56,187 టెంపరరీ లైటింగ్ ను జీహెచ్ఎంసీ ఏర్పాటు చేసింది.నిమజ్జనం పూర్తి అయ్యే వరకూ నూరు శాతం లైట్ లు పని చేసేలా అధికారులు మానిటర్ చేస్తున్నారు. అందుబాటులో అత్యవసర వైద్య సేవలు నిమజ్జన పాయింట్ లలో మూడు షిఫ్టులలో పని చేసేలా అంబులెన్స్ లతో సహా 7 మెడికల్ క్యాంపులను సిద్దంగా ఉంచారు.. సకాలంలో గణేష్ ప్రతిమలను నిమజ్జనానికి తరలించాలి:కమిషనర్ కలర్ పేపర్ ముక్కలు ఊరేగింపులో వాడొద్దు గణేష్ నిమజ్జనం సజావుగా , సాఫీగా జరిగేలా చూస్తున్నామని కమిషనర్ ఆర్ వి కర్ణన్ తెలిపారు. సకాలంలో గణేష్ ప్రతిమలను నిమజ్జనానికి తరలించాల్సిందిగా కమిషనర్ నిర్వాహకులకు ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. గణేష్ ప్రతిమల ఊరేగింపు జరిగే మార్గాలలో నిర్దేశించిన గార్బేజి పాయింట్లు లోనే చెత్తను వేయాలని ప్రజలను, భక్తులను కమిషనర్ కోరారు. కలర్ పేపర్ ముక్కలు ఊరేగింపులో ఎగురవేయవద్దని భక్తులు, ప్రజలకు విజ్ఞప్తి చేశారు. వీటిని తొలగించడం కష్టతరమని, ప్రయాణికుల కళ్లలో పడతాయని , పర్యావరణానికి హాని చేస్తాయని చెప్పారు.

## లడ్డున కైవసం చేసుకున్న బూర్కుంట సంజీవ





**రాజేంద్రనగర్ నవభూమి ప్రతినిధి**–శంషాబాద్ మండలంలోని నర్కుడ గ్రామంలో మున్నూరు కాపు సంఘం గణనాథుని దగ్గర నాలుగు లక్షల 75 వేలకు లడ్డూను కైవసం చేసుకున్నడు బూర్కుంట సంజీవ లడ్డు తీసుకోవడం వలన ఆనందంగా ఉందని భగవంతుని కృప నాపై ఉంటుందని అన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకుడు బుక్క వేణుగోపాల్ టిఆర్ఎస్ సీనియర్ నాయకుడు బూర్కుంట సతీష్ మాజీ ఉప సర్పంచ్ గోపాల్ బిజెపి మండల్ ఉపాధ్యక్షుడు సంజీవ కనకమామిడి కృష్ణమున్నూరుకాపు సంగం వినాయక నవరాత్రి ఉత్సవ సమితి ఆధ్వర్యంలో జరిగిన నిమర్జన గణేష్ శోభా యాత్రలో ముఖ్యులు బూర్కుంట సతీష్ పటేల్ ,బుక్క వేణుగోపాల్ బూర్కుంట గోపాల్ బూర్కుంట సంజీవ మారేపల్లి గోపాల్ బూర్కుంట నాగేష్ ,గూడెపు అనిల్ చెంగలి సాయి కృష్ణారావు బూర్కుంట మహేష్ బిజారపు అరవింద్ గ్రామస్తులు మహిళలు యువతీ యువకులు పాల్గోనడం జరిగింది

## జగద్గిరిగుట్ట పరిదిలోని శ్రీనివాస్ నగర్‌లో అత్యుత్సాహం

**కుత్బుల్లాపూర్ - సెప్టెంబర్ 6:(నవభూమి ప్రతినిధి)** వినాయక నిమజ్జనం ఊరేగింపు యాత్రలో హిందూ మనోభావాలు దెబ్బతీసేలా ప్రవర్తించిన 4గురు ముస్లిం యువకులు.నిన్న రాత్రి శ్రీనివాస్ నగర్ లో వినాయక విగ్రహం ఊరేగింపు లో ఘటన పోలీసుల ప్రమేయం తో తగ్గిన ఉద్రిక్తత..ఇద్దరు మైనర్ ల పై కేసునమోదు చేసి జువైనల్ కి తరలింపు.

## గణనాథుని వద్ద ప్రత్యేక పూజలు చేసిన కాంగ్రెస్ నాయకులు

**ఉప్పల్ -నవభూమి:** పురపాలక పరిధిలో గణపతి నవరాత్రి ఉత్సవాలు భక్తి శ్రద్ధలతో కొనసాగుతున్నాయి. "త్రూప్ బజార్ కా రాజా" పేరుతో శ్రీ వరసిద్ధి వినాయక యూత్ అసోసియేషన్ వారు 30వ సంవత్సరం సందర్భంగా ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రామంతపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తవిడబోయిన గిరిబాబు, ఉప్పల్ ఏ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ సుర్వి మురళి గౌడ్, విశ్వకర్మ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బిక్షపతి చారి పాల్గొన్నారు. వారు స్వామివారి పాదాల వద్ద ప్రత్యేక పూజలు చేసి, భక్తులతో కలిసి ప్రసాదం స్వీకరించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ "భక్తులందరి ఇళ్లలో గణనాథుని కృప ఉండాలని, ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని మనసారా కోరుకుంటున్నాం"అని తెలిపారు.ఈ సందర్భంగా మండప నిర్వాహకులు నాయకులకు శాలువాలు కప్పి సత్కరించారు



# గణపతిని దర్శించుకున్న ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి

- మియాపూర్ ప్రగతి నగర్ మండపంలో ప్రత్యేక పూజలు
- పాల్గొన్న కంటెస్టెడ్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్





**శేరిలింగంపల్లి ప్రతినిధి-నవభూమి, సెప్టెంబర్ 6:** గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మియాపూర్ లోని ప్రగతి నగర్ వినాయక మండపం వద్ద శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి, శేరిలింగంపల్లి బిజెపి కాంటెస్టెడ్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్ పాల్గొని లంబోదరుదుని దర్శించుకున్నారు. ఈ పూజా కార్యక్రమంలో సమ్మెట ప్రసాద్, ఉత్సవ కమిటీ సభ్యులు, వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు, కాలనీవాసులు, భక్తులు పాల్గొన్నారు.

# గణపయ్యలను దర్శించుకున్న ఎమ్మెల్యే గాంధీ

- పలు గణేష్ మండపాల వద్ద అన్నప్రసాద వితరణ
- చందానగర్, మియాపూర్, హఫీజ్ పేట్, గచ్చిబౌలి, కొండాపూర్ డివిజన్ల పరిధిలోని వినాయక మండపాలను సందర్శించిన పీఏసీ చైర్మన్

**శేరిలింగంపల్లి ప్రతినిధి-నవభూమి, సెప్టెంబర్ 6:** గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నిమజ్జనాన్ని పురస్కరించుకొని శనివారం శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని అనేక గణేష్ మండపాలను పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ శనివారం సందర్శించి విఘ్నేశ్వరుడిని దర్శించుకున్నారు. మియాపూర్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, సీనియర్ నాయకులు రెడ్డి రఘునాథరెడ్డిలతో కలిసి ఎమ్మెల్యే గాంధీ డివిజన్ పరిధిలోని దత్త సాయి నగర్, ప్రగతి ఎంక్లేవ్ కాలనీలలో వినాయక మండపాలను సందర్శించి స్వామివారిని దర్శించుకున్నారు. చందానగర్ డివిజన్ పరిధిలోని విద్యానగర్ కాలనీ, సీబీఆర్ ఎస్టేట్, కెఎస్ఆర్ ఎంక్లేవ్, ఫ్రెండ్స్ కాలనీ, భవానీపురం, శంకర్ నగర్ కాలనీలలోని వినాయక మండపాలను కార్పొరేటర్లు మంజుల రఘునాథ్ రెడ్డి, ఉప్పలపాటి శ్రీకాంత్, సీనియర్ నాయకులు రెడ్డి రఘునాథ్ రెడ్డిలతో కలిసి పిఏసి చైర్మన్ గాంధీ విఘ్నేశ్వరుడిని దర్శించుకున్నారు. పలు వినాయక మండపాల వద్ద ఏర్పాటు చేసిన అన్నదానం వితరణ కార్యక్రమాల్లో పాల్గొని పీఏసీ చైర్మన్ గాంధీ అన్నప్రసాదాలు వడ్డించారు. గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని నల్లగండ్ల అపర్ణ సైబర్ స్కైప్, అపర్ణ జెనిత్, కృష్ణ కాలనీ గణేష్ మండపాలను ఎమ్మెల్యే గాంధీ సందర్శించి ఏకదంతుడిని దర్శించుకున్నారు.



కొండాపూర్ డివిజన్ పరిధిలోని శ్రీరామ్ నగర్ ఎ-బ్లాక్, రాజరాజేశ్వరీ కాలనీలలో వినాయక మండపాల వద్ద నిర్వహించిన పూజా కార్యక్రమాల్లో ఎమ్మెల్యే గాంధీ పాల్గొన్నారు. హఫీజ్ పేట్ డివిజన్ పరిధిలోని భాను టౌన్ షిప్, జనప్రియ ఫేజ్-5, అంబేద్కర్ నగర్ కాలనీలలో ఏర్పాటు చేసిన వినాయక మండపాలను పీఏసీ చైర్మన్ గాంధీ సందర్శించి లంబోదరుడిని దర్శించుకున్నారు. ఈ గణేష్ నవరాత్రి ఉత్సవాల పూజా కార్యక్రమాల్లో ఆయా కాలనీల సంక్షేమ సంఘాల నాయకులు, ఉత్సవ కమిటీ సభ్యులు, కాలనీవాసులు, భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. సాయంత్రం ప్రత్యేక పూజలు జరిపి, లడ్డు ప్రసాదం వేలం నిర్వహించి, భారీ ఊరేగింపుతో నిమజ్జనం గావించారు.











# ఉప్పల్ పరిధిలో గణపతి మండపాలలో ప్రత్యేక పూజలు చేసిన కాంగ్రెస్ నాయకులు



**ఉప్పల్ -నవభూమి:** ఉప్పల్ నియోజకవర్గంలో గణపతి నవరాత్రి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. న్యూ విజయపురి కాలనీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉప్పల్ పిల్లి నాగరాజు ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద, అలాగే ఓల్డ్ రామంతపూర్ ముత్యాల యోగి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రామంతపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తవిడబోయిన గిరిబాబు,ఉప్పల్ ఏ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ సర్వీ మురళి గౌడ్,విశ్వకర్మ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పబ్బోజు బిక్షపతి చారి పాల్గొన్నారు.వారు భక్తులతో కలిసి స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి ఆశీర్వాదాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ "ప్రతి ఇంటా గణనాథుని కృప ఉండాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలతో వర్ధిల్లాలని కోరుకుంటున్నాం" అని తెలిపారు.భక్తుల ఉత్సాహంతో గణనాథుని మండపాలు భక్తి శ్రద్ధలతో మార్మోగాయి.

# ఉప్పల్ భగాయత్‌లో లడ్డు వేలంలో 3 లక్షల 45 వేల రూపాయలు పలికిన గణేష్ లడ్డు



**ఉప్పల్ -నవభూమి:** ఉప్పల్ భగాయత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉప్పల్ హెచ్ఎండిఏ లేఔట్ కమ్యూనిటీ హాల్ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన వినాయకుని వద్ద 11 రోజులు విశిష్ట పూజలందుకున్న గణేష్ లడ్డు వేలం పాటలో 3 లక్షల 45 వేలకు లేఔట్ లోని ఆరంజ్ ఆర్ధ అపార్ట్మెంట్ వాసులు దక్కించుకున్నారు.ఈ సందర్భంగా లేఅవుట్ వాసులందరూ వారికి శు భాకాంక్షలు తెలియజేశారు

# జాగృతిలో బీసీ నాయకుల చేరికలు

**ఉప్పల్ -నవభూమి:** తెలంగాణ జాగృతిలో బీసీ నాయకుల చేరికలు ప్రారంభమయ్యాయి.2001 నుంచి కేసీఆర్ వెంట తెలంగాణ ఉద్యమంలో నడిచిన మాజీ కార్పొరేటర్ గోపు సదానందం, సంచార జాతుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కోల శ్రీనివాస్, అరె కటిక సంఘం సురేందర్ తమ అనుచరులతో కలిసి జాగృతిలో చేరారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్ల పెంపు కోసం జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత చేస్తున్న కృషిని గుర్తిస్తూ, జాగృతిలో చేరినట్లు తెలిపారు.జాగృతిలో చేరిన నాయకులు, తమ అనుచరులతో కలిసి భవిష్యత్తులో బీసీ సమాజ హక్కుల కోసం బలంగా పోరాడతామని స్పష్టం చేశారు.



# రంగదాముని చెరువు వద్ద వినాయక నిమజ్జన సందడి

■ సెల్‌ఫోన్‌లలో సెల్ఫీలు, వీడియో దృశ్యాల చిత్రీకరణలో యువత బిజీ బిజీ





**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, సెప్టెంబర్ 6 :** కూకట్ పల్లిలోని రంగదాముని చెరువు వద్ద వినాయక నిమజ్జనం సందర్భంగా సందడి వాతావరణం నెలకొంది. గణేష్ మండప నిర్వాహకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని, నిమజ్జన కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేలాది మంది ప్రజలు, యువత చెరువు వద్దకు తరలివచ్చారు. నిమజ్జనానికి తరలివచ్చిన విగ్రహాల ఊరేగింపు, డప్పుల మోత, యువకుల నృత్యాలు ఆకట్టుకున్నాయి. ఈ వేడుకను చూసేందుకు వచ్చిన యువత, ప్రజలు తమ సెల్‌ఫోన్‌లలో ఈ దృశ్యాలను వీడియోలు తీయడం, సెల్ఫీలు దిగటం చూపరులను ఆకట్టుకుంది. నేటి డిజిటల్ యుగంలో, సాంప్రదాయ వేడుకలకు సాంకేతికత జోడించి ఈ క్షణాలను వీడియోల రూపంలో భద్రపరచుకోవడం ఒక కొత్త ఒరవడికి శ్రీకారం చుట్టింది. రంగదాముని చెరువు పరిసరాలు పూర్తిగా పండుగ వాతావరణాన్ని ప్రతిబింబించాయి. స్థానిక పోలీసులు, అధికారులు నిమజ్జనం సజావుగా జరిగేలా ఏర్పాట్లు చేశారు. ట్రాఫిక్ నియంత్రణ, భద్రతా చర్యలు కట్టుదిట్టంగా అమలు చేసి, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక ఏర్పాట్లు చేసి, కట్టుదిట్టమైన భద్రత మధ్య నిమజ్జన కార్యక్రమాన్ని పూర్తి చేశారు.

# విద్యానగర్ గణేష్ మండపం వద్ద అన్నదానం

■ పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే గాంధీ, కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి, వెల్ఫేర్ అసోసియేషన్, ఉత్సవ కమిటీ సభ్యులు

**శేరిలింగంపల్లి ప్రతినిధి-నవభూమి, సెప్టెంబర్ 6:** వినాయక చవితి పండుగను పురస్కరించుకుని చందానగర్ డివిజన్ పరిధిలోని విద్యానగర్ కాలనీలో వెల్ఫేర్ అసోసియేషన్, గణేష్ ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద శనివారం అన్నప్రసాద వితరణ గావించారు. ఈ పూజా కార్యక్రమంలో పిఏసి చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ, చందానగర్ కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి, సీనియర్ నాయకులు రెడ్డి రఘునాథ్ రెడ్డి, తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టీయూడబ్ల్యూజే) రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు గంట్ల రాజిరెడ్డి, విద్యానగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొని విఘ్నేశ్వరుడిని దర్శించుకున్నారు. పరిసర కాలనీల వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు, కమిటీ సభ్యులు, కాలనీవాసులు, భక్తులు భారీ సంఖ్యలో విచ్చేసి అన్న ప్రసాదములు స్వీకరించి గణనాథుడిని దర్శించుకున్నారు. ఈ గణపతి ఉత్సవాల్లో విద్యానగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు బెల్లన్నగారి శ్రీనివాస్ రెడ్డి, అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, కాలనీ నాయకులు చింతలపల్లి రాజేందర్ రెడ్డి, పార్నంది శ్రీకాంత్, చిలకమర్రి గోపాల్ రెడ్డి, కొయ్యాడ పర్మా రెడ్డి, రాజేష్ దూబే, మహేందర్ రెడ్డి, నీలకంఠా రెడ్డి, పులిపాటి సుధాకర్, రాకేష్ దూబే, పెద్దబాయి శ్రీనివాస్, హరీష్ రెడ్డి, సందీప్ రెడ్డి, సంజీవ రెడ్డి, మఠం మల్లిఖార్జున్, మలినేని శ్రీనివాసరావు, బోయ గంగాధర్, దామోదర్ రెడ్డి, ఆకుల రాజేందర్, జక్క సులోచన, తదితర నాయకులు, కాలనీవాసులు, భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.









# శభాష్ కొత్తగూడెం పోలీస్

**కొత్తగూడెం సెప్టెంబర్ 6 నవభూమి ప్రతినిధి:** హైదరాబాద్ తరువాత గణేష్ చవితి సందర్భంగా పెద్ద ఎత్తున మండపాలు ఏర్పాటు చేసి, అత్యంత వైభవంగా గణేష్ నవరాత్రులు నిర్వహిస్తారు. అంతే కాకుండా నిమజ్జనం రోజు కొత్తగూడెంలో శోభా యాత్ర కూడా అత్యంత వైభవంగా నిర్వహిస్తారు. ఈ కార్యక్రమాలని సజావుగా, సాఫిగా, సేఫ్ గ జరగటానికి దీని వెనుక పోలీసుల కృషి, ప్రత్యక్షంగా, పరోక్షంగా ఎంతో ఉంటుంది. నవరాత్రులు ప్రారంభానికి ముందు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఆయా సబ్ డివిజన్ అధికారులు సబ్ డివిజన్ వారీగా ఉత్సవ కమిటీ సభ్యులు, ఇరు మతాల పెద్దలతో ముందుగా సమావేశాలు ఏర్పాటు చేసి తగిన సూచనలు, సలహాలు ఇస్తారు. మండపాల నిర్వహించడం, వాటి అనుమతుల తదితర విషయాల్లో పోలీసులు ఎప్పటికప్పుడు తగిన సలాహాలు ఇస్తుంటారు. శోభా యాత్ర రోజు కొత్తగూడెం లో పెద్ద పండుగ వాతావరణం ఉంటుంది. కొత్తగూడెం లో వేదిక ఏర్పాటు చేసి, నిమజ్జనం కు తరలే విఘ్నేశ్వరుడికి వీడ్కోలు పలుకుతారు. ఈ సందర్భంగా కొత్తగూడెం లో ట్రాఫిక్ మల్లింపు, సజావుగా విగ్రహాలు భద్రాచలం గోదావరి ఒడికి తరలింపులో పోలీసులు కీలక పాత్ర ఉంటుంది. కొత్తగూడెం, తరువాత, నిమజ్జనం జరిగే భద్రాచలం లో పోలీసుల పాత్ర మరింతగా ఉంటుంది. ఎస్పీ రోహిత్ రాజు ఇప్పటికే రెండు, మూడు సార్లు భద్రాచలం వెళ్లి అక్కడి ఏర్పాట్లు పర్యవేక్షించి వచ్చారు.

# ఉప్పల్ మినీ శిల్పారామం వారాంతపు సాంస్కృతిక సందడి




**ఉప్పల్ -నవభూమి :** ఉప్పల్ మినీ శిల్పారామం వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా ప్రేరణ ప్రతిభ డాన్స్ ఇన్స్టిట్యూట్ గురువు కుమారి అమీ కుమార్ శిష్య బృందం కూచిపూడి నృత్య ప్రదర్శనతో ప్రేక్షకులను మంత్రముగ్ధులుగా చేసింది.ఓం గణనాధయ, బ్రహ్మాంజలి, దేవా దేవం భజే, వార వీణ, ముందుక శబ్దం, దేవి శక్తి, స్వరపల్లవి, హిందువుల తిల్లాన, మంగళం వంటి అంశాలను ప్రతిభావంతులైన కళాకారులు నయోనికా, సంహిత, హర్షిని, లహరి, జాన్వీ, కృష్ణ, ఇషాని, శివాని, ఐశ్వర్య, తేజు, రిషిక, హిందుజా.చెరిపి ప్రదర్శించారు.ఈ ప్రదర్శన వలన ప్రేక్షకులు కళారూపాల వైభవాన్ని ఆస్వాదిస్తూ, స్థానిక సాంస్కృతిక వారాంత కార్యక్రమాల విజయం మర్మంలో నిలిచినట్లు పేర్కొన్నారు.కూచిపూడి కళకు ఊరట, యువ ప్రతిభకు ప్రేరణగా నిలిచిన ఈ కార్యక్రమం ఉప్పల్ మినీ శిల్పారామం సాంస్కృతిక వారాంతాల్లో ప్రత్యేక గుర్తింపు పొందింది.

# వినాయక నిమజ్జనం కార్యక్రమంలో పాల్గొన్న పరమేశ్వర్ రెడ్డి



**ఉప్పల్ -నవభూమి :** ఉప్పల్ నియోజకవర్గంలోని హబ్సిగూడ,రామంతాపూర్, చిలకనగర్ ప్రాంతాల్లో గణేశ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదర్శనగర్ వరికుప్పల గణేష్ మరియు భూలక్ష్మి ఫ్రెండ్స్ ఉప్పల్, భరత్ నగర్, ఓల్డ్ రామంతాపూర్ భవాని నగర్ ముత్యాల యోగి ఆధ్వర్యంలో, పొట్టేల్ పరేష్, కురుమ్ రామ్ రెడ్డి నగర్ హబ్సిగూడ డివిజన్, రామంతపూర్ శ్రీనగర్ కాలనీ సతీష్ గౌడ్ ఆధ్వర్యంలో మండప నిర్వాహకులు వినాయక నిమజ్జనం ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

# చాపర్ ద్వారా నగరంలోని గణేష్ నిమజ్జనం

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి సెప్టెంబర్ 6 :** చాపర్ ద్వారా నగరంలోని గణేష్ నిమజ్జనం నేపథ్యంలో హుస్సేన్ సాగర్ తో పాటు పలు ప్రాంతాన్ని ఏరియల్ సర్వే నిర్వహిస్తున్న రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ మంత్రివర్యులు శ్రీ పొన్నం ప్రభాకర్, మేయర్ గద్వాల విజయలక్ష్మి, డిజిపి డాక్టర్ జితేందర్ ,సిపి సివి ఆనంద్, జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్ వి కర్ణన్, హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరి చందన దాసరి...

# కుడికుంటలో నిమజ్జనానికి అనుమతి నిరాకరణ

■ జిల్లా అడిషనల్ కలెక్టర్ చంద్రశేఖర్ ఆదేశం





**హైదరాబాద్ - నవభూమి ప్రతినిధి-** బొల్లారం మున్సిపల్ పరిధిలోని కుడికుంట చెరువులో వినాయక విగ్రహాల నిమజ్జనానికి అనుమతి లేదని జిల్లా అడిషనల్ కలెక్టర్ చంద్రశేఖర్ పేర్కొన్నారు. శనివారం బొల్లారం మున్సిపల్ పరిధిలోని చెరువుల్లో వినాయక నిమజ్జనానికి జరుగుతున్న ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. నిమజ్జనానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని ఆయన మున్సిపల్, విద్యుత్, ఆరోగ్య శాఖ అధికారులను ఆదేశించారు. అనంతరం హనుమాన్ మందిరం సమీపంలో ఉన్న కుడికుంటను పరిశీలించారు. అక్కడ వినాయక నిమజ్జనానికి అనుమతి లేదని అక్కడ ఏర్పాటు చేసిన గేటుకు తాళం వేయించారు.

# ఘనంగా లయన్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ టీచర్స్ డే వేడుకలు





**హైదరాబాద్, సెప్టెంబర్ 06,(నవభూమి న్యూస్):** ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ గంపా నాగేశ్వరరావు చురుకైన నాయకత్వంలో టీచర్స్ హానరింగ్ డిస్ట్రిక్ట్ చైర్మన్ మార్గదర్శకత్వంలో శుక్రవారం లయన్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ -320హెచ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సుమారు 100 మందికి పైగా ప్రముఖ ఉపాధ్యాయులు సమాజ భవిష్యత్తు రూపకల్పనలో వారి విశిష్ట సేవలకు గుర్తించి సన్మానించారు. లయన్స్ సభ్యులు అందరూ కలిసి 2025-2026 లయన్స్ సంవత్సరానికి ఫస్ట్ వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ (ఎఫ్ వి డి జి), సెకండ్ వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ (ఎస్ వి డి జి)గా ఎన్నికైన కొత్త నాయకులను అభినందించారు. అలాగే ఏప్రిల్ 5న, లయన్ అశోక్ కుమార్ స్వైన్, సెకండ్ వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ గా 90% ఓట్ల మెజార్టీతో ఎన్నికయ్యారు. అనంతరం లయన్స్ ఇంటర్నేషనల్ నిర్ణయం ప్రకారం ఆయనను ఏకగ్రీవంగా ఫస్ట్ వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ గా ప్రమోట్ చేశారన్నారు. గత ఇరువై సంవత్సరాలుగా లయనిజం పట్ల ఆయన కృషి, సమాజ సేవా భావం సభ్యులందరి, డిస్ట్రిక్ట్ నాయకుల,మల్టిపుల్ నాయకుల నుండి ప్రశంసలు పొందింది. డిస్ట్రిక్ట్ 320హెచ్ బలమైన పునాదులు, అభివృద్ధి ఫౌండర్, చార్టెడ్ గవర్నర్ లయన్ ఎన్. మనోహర్ రెడ్డి దూరదృష్టి, కట్టుదిట్టమైన కృషి వల్ల సాధ్యమైందన్నారు. ఆయన ప్రేరణాత్మక నాయకత్వం, అపారమైన నిబద్ధత ఈ రోజు కూడా ప్రస్తుత నాయకులను - లయన్ అశోక్ కుమార్, స్వైన్ (ఎఫ్ వి డి జి), లయన్ డి. లింగారెడ్డి (ఎస్ వి డి జి) ప్రోత్సహిస్తోంది. చార్టెడ్ గవర్నర్ లయన్ ఎన్. మనోహర్ రెడ్డి, ఎం వి సి పి మార్గదర్శకత్వంలో, డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ గంపా నాగేశ్వరరావు, సమర్థ నాయకత్వంలో డిస్ట్రిక్ట్ 320హెచ్ కొత్త శిఖరాలను అధిరోహిస్తూ, సేవ, నాయకత్వం స్నేహబంధాలలో కొత్త మైలురాళ్లను చేరుకుంటోందన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన లయన్ కొట్టపల్లి రాంబాబు, అదనపు డిస్ట్రిక్ట్ క్యాబినెట్ సెక్రటరీ, ఇటువంటి దూరదృష్టి గల నాయకుల సారథ్యంలో సేవ చేసే అవకాశం దక్కడం తన అదృష్టమని, కృతజ్ఞతాభావం వ్యక్తం చేశారు. ఎల్ ఎన్ కమలాకర్ ముత్యాల డి సి ఎస్, యాదగిరి రెడ్డి డి సి టి, రవీంద్రనాథ్ గుప్త టి డి జి, జగన్మోహన్ రెడ్డి పి డీ జి, వై. ఎం దార్, పి డి జి,ఆర్ సి ఎస్ జెడ్ సి ఎస్ క్లబ్ పి ఎస్ టి ఎస్ అండ్ సీనియర్ లైన్ సభ్యులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయుడిగా నాగరాజు



**ఎర్రుపాలెం,నవభూమి,సెప్టెంబర్ 6 :** మండల పరిధిలోని జమలాపురం గ్రామా నికిచెందిన వెల్లంకి నాగరాజుఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడుగా శుక్రవారం అవార్డును అందుకున్నారు.పేద కుటుంబంలోపుట్టిన నాగరాజు ఉన్నత విద్యాపూర్తి చేసి ఇంటి దగ్గర పేద విద్యార్థులను ప్రోత్సహించే విధంగా ట్యూషన్ చెప్పేవాడు.ప్రభుత్వ ఉద్యోగానికి ప్రయత్నిస్తూ ప్రయివేటు పాఠశాలలో పని చేశాడు.ఉమ్మడి రాష్ట్రం లో 2008 సంవత్సరం ప్రభుత్వం నిర్వ హించిన డిఎస్సిలో నాగరాజు ఉపాధ్యా యుడు ఎంపికై 2010 నవంబర్ 6న జమలాపురం హరిజనవాడ ప్రభుత్వ ఉపాధ్యాయుడు(ఎస్జిటి)గా స్వంత గ్రామం జమలాపురంలోనే ఉద్యోగం సాధించాడు.స్వగ్రామంలో ఉద్యోగం సాధించడం ఆషామాషీ విషయం కాదు, దానికి నాగరాజు నిరంతర అభ్యాసం, కఠోర శ్రమ,సాధించాలనే దృఢ సంకల్పం తోడైంది.ఉద్యోగం వచ్చిన దగ్గర నుంచి 14 సంవత్సరాలు సొంత గ్రామం జమలా పురంలో ఉపాధ్యాయుడుగా పనిచేశారు. తాను పనిచేసే ప్రాథమిక పాఠశాల రూపు రేఖలు మార్చేశారు.రాజకీయాలకు అతీతంగా గ్రామంలోని పెద్దలు,దాతల సహకారంతో తాను పనిచేస్తున్న పాఠశాల ను కార్పొరేట్ స్థాయికి తీసుకొచ్చారు. విద్యార్థులను ప్రభావితం చేసేలా,అవసర మైనసంక్షిప్తసమాచారాన్ని తరగతి గదిని, పాఠశాలనుచిత్రాలతో మార్చారు. పాఠశాల లో దాతల సాయంతో కుర్చీలు,బెంచీలు, బీరువాలు,ఫ్యాన్లు,విద్యార్థులకు అసౌ కర్యం కలుగకుండా మౌలిక వసతులను, నీటికోసం బోర్లను ఏర్పాటుచేశారు.2018 సంవత్సరంలో జిల్లాలో మొట్టమొదటగా తన సొంత ఖర్చులతో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఎల్ఈడీ స్క్రీన్ ద్వారా డిజిటల్ క్లాసులను పరిచయం చేసారు. బడిబాట ద్వారా ప్రయివేటు పాఠశాలల వైపుచూడకుండా ప్రతీసంవత్సరం విద్యార్థుల సంఖ్యను పెంచారు.ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ ,విద్యార్థుల్లోలో పాలను సరిచేసివారిప్రతిభనువెలుగులోకితీసుకొచ్చారు.వృత్తిని సేవగా భావించి మంచి మాస్టారు గా విద్యార్థుల్లో,గ్రామంలో పేరును సంపాదించారు.గత సంవత్సరం జరిగిన సాధారణ బదిలీల్లో వెంకటాపురం ప్రాథమిక పాఠశాలకు బదిలీ అయ్యి ఈ సంవత్సరం బడిబాట కార్యక్రమంలో మండలంలో ప్రభుత్వ పాఠశాలలో అత్యధిక విద్యార్థులను నమోదు చేసిన ఘనతను సాధించారు.శుక్రవారం జిల్లా కేంద్రంలో జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా నాగరాజు ఉత్తమ ఉపాధ్యాయపురస్కారం అందుకున్నారు.వ్యక్తిగత,వృత్తి జీవితంలో తోటిఉపాధ్యాయులకుఆదర్శంగానిలిచిన నాగరాజును ఉత్తమ ఉపాధ్యాయుడుగా ప్రభుత్వం ఎంపిక చేయడం పట్ల ప్రతి ఒక్కరు అభినందనలు తెలిపారు.

# టీపీసీసీ అధ్యక్షుడిగా మహేష్ కుమార్ ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన గడ్డం రవి కుమార్



**ఉప్పల్ -నవభూమి:** పటిష్టమైన నాయకత్వంతో, అకుంఠిత దీక్షాదక్షతలతో, మొక్కవోని పట్టుదలతో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ రథసారథిగా ఏడాది పూర్తి చేసుకున్న ప్రజా నాయకుడు, శాసన మండలి సభ్యులు మహేష్ కుమార్ గౌడ్ ను శనివారం రాష్ట్ర మాజీ యూత్ కాంగ్రెస్ కార్యదర్శి గడ్డం రవికుమార్, పీసీసీ జనరల్ సెక్రెటరీ కొమురయ్య, సత్యనారాయణమూర్తి, పింగళి ప్రసాద్ ప్రసాద్ యాదవ్,పాషా తదితరులు కలిసి ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా గడ్డం రవికుమార్ మాట్లాడుతూ టిపిసిసి అధ్యక్షుడిగా నియమితులైన నాటి నుంచి నేటి వరకు పార్టీలోని అన్ని వర్గాల నాయకులకు కార్యకర్తలకు సముచిత స్థానం కల్పిస్తూ సరియైన న్యాయం చేస్తున్నారని పేర్కొన్నారు. ఏడాది కాలంలో పార్టీని బలోపేతం చేస్తూ పార్టీ అభ్యున్నతి కోసం కృషి చేస్తూ ప్రభుత్వ పథకాలను ప్రచారం చేయడంలో ముందుంటూ అందరికీ సానుకూలంగా వ్యవహరిస్తున్న మహేష్ గౌడ్ అధిష్టాన వర్గం మన్ననలు అభినందనీయం అన్నారు. రాబోయే ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ అమలు కోసం ఎనలేని కృషి చేస్తున్న మహేష్ కుమార్ గౌడ్ కు బీసీ వర్గాలు అండగా ఉంటాయని అన్నారు. త్వరలో జరగబోయే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించేందుకు మహేష్ గౌడ్ చేస్తున్న కృషి ఎనలేని అన్నారు.

# మౌలాలి డివిజన్‌లో బిఆర్ఎస్ నేత జన్మదిన వేడుకను ఘనంగా నిర్వహించిన బిజెపి నేత



**మల్కాజిగిరి - నవభూమి ప్రతినిధి :** పార్టీ నాయకుల మధ్య శాశ్వత మిత్రత్వం - శాశ్వత శత్రుత్వం అంటూ ఏదీ ఉండదని మరోసారి నిరూపితమయ్యింది .వారు ఇరువురు మంచి స్నేహితులైనప్పటికీ వారి వారి పార్టీలు వేరుగా ఉన్నాయి. ఈ అరుదైన సంఘటన శుక్రవారం సాయంత్రం ఆవిష్కృత మయింది మల్కాజిగిరి సర్కిల్ పరిధిలోని మౌలాలి డివిజన్ కు చెందిన బి ఆర్ ఎస్ నాయకుడు మారెడ్డి రాజశేఖర్ రెడ్డి జన్మదినం శుక్రవారం కావడంతో తన మిత్రుడు బిజెపి నేత జక్కుల కిరణ్ ముదిరాజ్ రాజశేఖర్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సన్మానించారు. ప్రత్యేకంగా తయారు చేయించిన కేక్ ను రాజశేఖర్ రెడ్డి చేత కట్ చేయించి తన మిత్రులందరికీ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బహిరంగంగానే జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ ఫ్లెక్సీలను కూడా ఏర్పాటు చేయటం అందరు దృష్టిని ఆకర్షించింది. ఈ ఫోటోలను ఇరువురు నాయకులు జక్కుల కిరణ్ ముదిరాజ్, మా రెడ్డి రాజశేఖర్ రెడ్డిలు కూడా తమ వాట్సాప్ స్టేటస్ లో పెట్టుకుని తెగ ఆనందపడ్డారు. ఈ సంఘటన కాస్త విచిత్రంగా అనిపించినా పార్టీలు మాత్రమే వేరుగా ఉంటాయి కానీ వ్యక్తుల మధ్య స్నేహం అనేది ఎప్పటికీ శాశ్వతం అనే సంకేతాన్ని ఈ ఇరువురు నాయకులు స్పష్టం చేసినట్లు అయ్యింది.

# ఘనంగా దశాబ్ద మహాగణపతి ఉత్సవాలను ప్రారంభించిన మాజీ కౌన్సిలర్ అనంతరెడ్డి

- శిల్పనగర్‌లో దశాబ్ద మహాగణపతి నవరాత్రి ఉత్సవాలు
- పిఎంఏ గణేశ్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో సాంస్కృతిక, క్రీడల నిర్వహణ
- మాజీ కౌన్సిలర్ కౌకుంట్ల అనంతరెడ్డి







**నాగారం, సెప్టెంబర్ 6,(నవభూమి న్యూస్):** నాగారం మున్సిపల్ పరిధి పారామెంట్ ఎవెన్యూ శిల్ప నగర్ లో దశాబ్ద మహాగణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా పిఎంఏ గణేశ్ ఉత్సవ సమితి వారు నవరాత్రులలో భాగంగా ప్రతిరోజు వివిధ రకాల సాంస్కృతిక, క్రీడల కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. శనివారం పిఎంఏ గణేశ్ ఉత్సవ సమితి వారు నవరాత్రి పూజల్లో భాగంగా 11వ రోజు గణనాథునికి పూజా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నాగారం మున్సిపల్ 6వ వార్డు మాజీ కౌన్సిలర్ కౌకుంట్ల అనంత రెడ్డి ముఖ్య అతిథిగా ఆహ్వానించి సత్కరించడం జరిగింది. అలాగే గణేష్ నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా సాంస్కృతిక,క్రీడల కార్యక్రమాల్లో గెలుపొందిన విజేతలకు మాజీ కౌన్సిలర్ అనంతరెడ్డి చేతుల మీదుగా విజేతలకు బహుమతులను ప్రధానం చేశారు. అనంతరం కౌన్సిలర్ కౌకుంట్ల అనంతరెడ్డి మాట్లాడుతూ పిఎంఏ గణేశ్ ఉత్సవ సమితి వారు నవరాత్రి ఉత్సవాలను గణపతికి భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ, స్థానిక విద్యార్థిని, విద్యార్థులకు వారిలో ఉన్న నైపుణ్యాలను గుర్తించడం కోసం సాంస్కృతిక, క్రీడల కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో పీఎంఏ గణేశ్ ఉత్సవ సమితి ప్రధాన అధ్యక్షుడు కాసారం నవీన్ కుమార్ గౌడ్, కార్యదర్శి సోమ కిరణ్ కుమార్ గుప్తా, కోశాధికారి డి.వి. సుబ్బారావు, కె.అనిల్ కుమార్, వి. జయచంద్ర, డి. కృష్ణ చైతన్య తదితరులు పాల్గొన్నారు. ఈ శతాబ్ద మహాగణపతి ఉత్సవానికి విజయవంతం కావడానికి సహకరించిన ప్రతి పీ ఎం ఏ కుటుంబ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# పలు గణేష్ మండపాల్లో ఎర్రబెల్లి సతీష్ రావు స్థానికులతో కలిసి ప్రత్యేక పూజలు

**కూకట్ పల్లి, నవభూమి ప్రతినిధి, సెప్టెంబర్ 6 :** వినాయక చవితి ఉత్సవాలను పురస్కరించుకుని శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని పలు గణేష్ మండపాలను బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు సందర్శించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఆయన, ఆదిత్య నగర్, రామకృష్ణ నగర్లతో పాటు ఇతర కాలనీల్లో ఏర్పాటు చేసిన గణేష్ మండపాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనతో పాటు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ఆయా ఉత్సవ కమిటీ సభ్యులు, కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. భక్తి శ్రద్ధలతో నిర్వహించిన పూజా కార్యక్రమాల్లో సతీష్ రావు పాల్గొన్నారు.



# వినాయక శోభాయాత్రలో మల్లి బాబు యాదవ్

**కామేపల్లి, నవభూమి,సెప్టెంబర్ 6 :** కామేపల్లి మండలం కొమ్మినేపల్లి గ్రామం లోని కొత్త కాలనీసెంటర్ లో అత్యంత భక్తిశ్రద్ధలతో,భారీ సెట్టింగ్ లతో గణేష్ నవరాత్రి ఉత్సవములు నిర్వహించారు.శనివారం గంగమ్మ ఒడిలో నిమజ్జనం చేయడానికి శోభాయాత్ర జరిగింది.ఈ కార్యక్రమాన్ని మాజీ జెడ్పిటిసి,డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ ప్రారంభించారు. శాంతియుత వాతావరణం లో భక్తి శ్రద్ధలతో గణపతి నవరాత్రి ఉత్సవములు జరిపిన కమిటీ సభ్యులను మల్లి బాబు యాదవ్ అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడు తూ గ్రామాలలో నగరాలలో పల్లెలలో గతంలో వినాయక మండపాలు కేవలం ఒకటి రెండు మాత్రమే ఉండేవి.కానీ నేడు ఒకే వీధిలో రెండు మూడు విగ్రహాలను నెలకొల్పడం చాలా మంచి సాంప్రదాయమైనప్పటికీ, ప్రశాంతమైనవాతావరణంలో ఉత్సవాలు జరిగితే సంతోషంగా ఉంటుందని, తెలిసి తెలియక కొంతమంది అల్లరి చేస్తేనే ఇబ్బందులు ఎదురవుతాయని, ఎక్కడ అలాంటి ఘర్షణకు అవకాశం ఇవ్వకూడదని, ప్రశాంతమైన వాతావరణంలో నిమజ్జన కార్యక్రమాన్ని జరుపుకోవాలని యువకులకు సూచించారు. గణనాథుడు కొలువైన రోజు నుండి గ్రామాలలో వాతావరణం అనుకూలంగా ఉండి వర్షాలు సమృద్ధిగా పడి చెరువులో కుంటలు నిండిపోయాయని హర్షం వ్యక్తం చేశారు.రాబోయే రోజులలో కూడా గణనాథుని ఆశీర్వాదాలు వల్ల గ్రామాలతో పాటు తెలంగాణ రాష్ట్రంలో




సమృద్ధిగా వానలు కురిసి, పాడి పంటలతో, ప్రజలు సుఖశాంతులతో ఉండాలని, భగవంతుని ప్రార్థిస్తున్నట్లు మల్లి బాబు యాదవ్ తెలిపారు.ఈ సందర్భంగా గ్రామంలోని యువకులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొ ని గణనాథునికి నీరాజనాలు సమర్పించారు.మీ అమ్మ దగ్గరకు వెళ్లి మళ్లీ రావయ్యా అని, గణపతి బప్పా మోరియా, జై బోలో గణేష్ మహారాజ్ కు జై అంటూ నినాదాలతో గణనాథుని కి వీడ్కోలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బానోత్ నరసింహ నాయక్,మేకల లక్ష్మీనారాయణ,భూక్య నాగేంద్రబాబు,, మంజుల రామారావు,గంట శ్రీను, బత్తుల వెంకన్న,ఎండ్ర సత్యం, గుగులోత్ రవి, మహిళలు,యువకులు భారీగా పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ నాయకులు గడ్డం యాదగిరికి జన్మదిన శుభాకాంక్షలు



**ఉప్పల్ -నవభూమి:** చర్లపల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు, కార్పొరేటర్ అభ్యర్థి గడ్డం యాదగిరికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రామంతపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తవిడబోయిన గిరిబాబు, ఏఎస్ రావు నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ పావని మణిపాల్ రెడ్డి,చెర్లపల్లి డివిజన్ అధ్యక్షులు సింగిరెడ్డి వెంకట్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొజ్జ రాఘవ రెడ్డి, పబ్బోజు బిక్షపతి చారి,హరిలాల్ నాయక్, టి.ప్రవీణ్ కుమార్ తదితరులు యాదగిరిని కలసి శుభాకాంక్షలు తెలిపారు. నాయకులు గడ్డం యాదగిరికి ఆరోగ్యంగా, ఆనందంగా, సుదీర్ఘాయుష్మంతుడిగా ఉండాలని, ఆయన సేవా కార్యక్రమాలు విజయవంతంగా కొనసాగాలని ఆకాంక్షించారు.

## ఘనంగా గణేశ్ నవరాత్రి ఉత్సవాలు



**దమ్మాయిగూడ, సెప్టెంబర్ 6,(నవ భూమి న్యూస్):** దమ్మాయిగూడ మున్సిపల్ పరిధి 5వ వార్డు బండ్లగూడ లో రుద్ర యూత్ వారి వినాయకుడికి ఘనంగా నవరాత్రి పూజలు నిర్వహించారు. గణపతి మహా ప్రసాద మొదటి లడ్డు వేలం పాటలో పల్లె బాల నర్సింహా గౌడ్ రూ.1 లక్ష వెయ్యి రూపాయలకు లడ్డు ను వేలంపాటలో పోటాపోటీలో దక్కిచుకున్నరు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ సురేఖ భాస్కర్ గౌడ్, నాను నాయక్, రాజు, బాల్ రెడ్డి, పాండు గౌడ్, మల్లారెడ్డి,యూత్ సభ్యులు స్తానిక ప్రజలు నాయకులు తదితరులు పాల్గొన్నారు

## కేపీహెచ్‌బి కాలనీ ఫోర్త్ ఫేజ్‌లో బండి రమేష్ ప్రత్యేక పూజలు



**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, సెప్టెంబర్ 6:** కూకట్ పల్లి ఫోర్త్ ఫేజ్ వెంచర్ 2లో ఏర్పాటు చేసిన గణేష్ మండపాన్ని శనివారం టీపీసీసీ ఉపాధ్యక్షులు, జహీరాబాద్ పార్లమెంట్ ఇన్‌ఛార్జ్, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇన్‌ఛార్జ్ బండి రమేష్ సందర్శించారు. స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నిర్వాహకులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన నిర్వాహకులను ఆయన అభినందించారు. ఈ వేడుకలో స్థానిక నాయకులు సూరిబాబు, శివ చౌదరి, సంధ్య, రవికుమార్, సాంబశివరావు పాల్గొన్నారు.

## టిపిసిసి అధ్యక్షుడిగా ఏడాది పూర్తి చేసుకున్న బొమ్మ మహేష్ కుమార్ గౌడ్‌కు శుభాకాంక్షలు



**కుత్బుల్లాపూర్ - సెప్టెంబర్ 6: (నవభూమి ప్రతినిధి)** ప్రజాభవన్ లో శనివారం తెలంగాణ పిసిసి అధ్యక్షులు మహేష్ గౌడ్‌ని కలిసి శాలువ కప్పి పుష్పగుచ్చంతో కూన శ్రీశైలం గౌడ్‌గా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ రానున్న రోజుల్లో మహేష్ గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం కావాలని తెలిపారు. వచ్చే స్థానిక సంస్థలు, మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షతన విజయ దుందుభి మోగించంచ బోతున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసి కార్యదర్శి విశ్వనాధన్ ,కాంగ్రెస్ నాయకులు కత్తి వెంకటస్వామి, ఝూన్సీ రెడ్డిలతో పాటు పాల్గొన్నారు

## సీఎంని మర్యాదపూర్వకంగా కలిసిన లెఫ్టినెంట్ జనరల్ సేథ్

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి సెప్టెంబర్ 6 :** సదరన్ కమాండ్‌కు చెందిన కమాండింగ్-ఇన్-చీఫ్, జనరల్ ఆఫీసర్ లెఫ్టినెంట్ జనరల్ ధీరజ్ సేథ్ బృందం. సీఎంను కలిసిన దక్షిణ భారత్ ఏరియా మేజర్ జనరల్ శ్రీనివాస్, మేజర్ జనరల్ అజయ్ మిశ్రా.









## సంపద ప్రసాదించే గణనాథుడి ఆశీస్సులతో ప్రజలు సర్వశుభాలు పొందాలి

■ బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్





**కుత్బుల్లాపూర్ - సెప్టెంబర్ 6:(నవభూమి ప్రతినిధి)** నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి ప్రగతి నగర్ లోని 3వ డివిజన్ లో శిల్పా ప్యారడైజ్ పార్క్ నందు నిర్వహిస్తున్న వినాయక నవరాత్రి వేడుకల కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యేకెతపి.వివేకానందుముఖ్యఅతిథిగా హాజరై ఆ గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... విద్య, విజయం, సంపద ప్రసాదించే గణనాథుడి ఆశీస్సులతో ప్రజలకు సర్వశుభాలు చేకూరాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, ఎన్ఎంసి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, మాజీ కార్పొరేటరర్ లు రాఘవేంద్ర రావు, రవి కిరణ్, పెద్దిరెడ్డి సుజాత, నాయకులు సంబశివా రెడ్డి, స్వామి,ముత్యాలు, దివాకర్ రెడ్డి, జశ్వంత్ రెడ్డి,మేకల మధుసూదన్ సంక్షేమ సంఘం నాయకులు ఏవీ.రెడ్డి, యాదగిరి గౌడ్, ప్రదీప్ రెడ్డి, నాగార్జున రెడ్డి, లలితా రెడ్డి, శ్రీకృష్ణ, అంజలి, శివా రెడ్డి, మహేష్ రెడ్డి, రుక్మానంద రెడ్డి, సతీష్, మహేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ట్యాంక్ బండ్ వద్ద నిమజ్జన ఏర్పాట్లను ఆకస్మికంగా పరిశీలించిన సీఎం రేవంత్ రెడ్డి








**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి సెప్టెంబర్ 6 :** ఎలాంటి భద్రత లేకుండా నలుగురైదుగురు వ్యక్తిగత సిబ్బందితో ట్యాంక్ బండ్ వద్దకు వచ్చి నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన సీఎం ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని భక్తులను అడిగి తెలుసుకున్న సీఎం

# ఉత్సాహానికి, సంప్రదాయానికి ప్రతీక వినాయక నవరాత్రి వేడుకలు: బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్,





**కుత్బుల్లాపూర్ - సెప్టెంబర్ 6:(నవభూమి ప్రతినిధి)** జీడిమెట్ల డివిజన్ జీడిమెట్ల గ్రామంలో వివేకానంద వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన నవరాత్రి వేడుకల్లో భాగంగా నిర్వహించిన వినాయక శోభాయాత్రకు బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై ఏకదంతుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... వరాలను సిద్ధింప చేసే వరసిద్ధి వినాయక నవరాత్రి వేడుకలు ఉత్సాహానికి, ఉజ్వసాంప్రదాయానికి ప్రతీక అని అన్నారు. అనంతరం నిర్వహించిన లడ్డూ వేలం పాటలో లడ్డూను గెలుచుకున్న కాలే గణేష్ కు ఎమ్మెల్యే చేతుల మీదుగా లడ్డూను అందజేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కుంట సిద్ధిరాములు, కాలే నాగేష్, కాలే గణేష్, సుధాకర్ గౌడ్, నరేందర్ రెడ్డి, ఎల్లా గౌడ్, సమ్మయ్య నేత, బాల మల్లేష్, శ్రీకాంత్, విజయ్ హరీష్ ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు

# గణనాధుని దర్శించుకున్న ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు



**కుత్బుల్లాపూర్ - సెప్టెంబర్ 6:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ మల్లంపేటలోని శ్రీ చైతన్య యూత్ అసోసియేషన్ అధ్యక్షులు మాజీ సర్పంచ్, 24వ వార్డు తాజా మాజీ కౌన్సిలర్ అర్కల అనంతస్వామి ముదిరాజ్ వారు ఏర్పాటు చేసిన గణనాథుని నిమజ్జన వేడుకల్లో పాల్గొన్న మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ఈ సందర్భంగా వారు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆ విఘ్నేశ్వరుని ఆశీస్సులు ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ కౌన్సిలర్లు శంభీపూర్ క్రిష్ణ, మాదాస్ వెంకటేష్, మాజీ ఉపసర్పంచ్ కుంట్ల అమర్నాథ్, సీనియర్ నాయకులు జిన్నారం వెంకటేష్, పోలీస్ గోవింద్ రెడ్డి, ఉట్ల శ్రీహరి, దుండిగల్ మున్సిపాలిటీ బీఆర్ఎస్ వైస్ ప్రెసిడెంట్ శామీర్పేట్ రంగయ్య, 24, 25 వార్డు ప్రెసిడెంట్లు గండిగూడెం రమేష్, ఉప్పరి లక్ష్మణ్, మాజీ వార్డు సభ్యులు జి.నరసింహ, బాలకృష్ణ నాయకులు కోటేష్, ప్రశాంత్, కుమార్, శ్రీను, రాజు, భిక్షపతి, దప్పు రాము, భాను, డి.శ్రీను, కృష్ణ, అరుణ్, రమేష్, ఈ శ్రీనివాస్, సాయి కిరణ్, తలారి కృష్ణ స్థానిక నాయకులు, అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# హైదరాబాద్‌లో 7వ అఖిల భారత జైళ్ల డ్యూటీ మీట్ 2025

- 9వ తేదీ నుంచి 11వ తేదీ వరకు నిర్వహణ
- హైదరాబాద్‌లోని ఆర్‌బీవీఆర్‌ఆర్ తెలంగాణ పోలీస్ అకాడమీలో జాతీయ స్థాయి వేదిక
- భారత ప్రభుత్వ హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖతో కలిసి తెలంగాణ జైళ్ల శాఖ సన్నాహాలు
- డా. సౌమ్య మిశ్రా ఆధ్వర్యంలో ప్రత్యేక పర్యవేక్షణ

**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, సెప్టెంబర్ 6 :** తెలంగాణ జైళ్లు, కరెక్షనల్ సర్వీసెస్ డిపార్ట్‌మెంట్ ఈ నెల 9వ తేదీ నుంచి 11వ తేదీ వరకు హైదరాబాద్‌లోని ఆర్‌బీవీఆర్‌ఆర్ తెలంగాణ పోలీస్ అకాడమీలో 7వ అఖిల భారత జైళ్ల డ్యూటీ మీట్‌ను నిర్వహిస్తోంది. జైలు సిబ్బంది వృత్తిపరమైన నైపుణ్యాలు, క్రమశిక్షణ, జట్టు స్ఫూర్తి, క్రీడలు, లలిత కళల్లోని ప్రతిభను ఈ జాతీయ స్థాయి వేదిక ప్రదర్శిస్తుంది. ఈ సారి మీట్‌లో 21 రాష్ట్రాలు ఆంధ్రప్రదేశ్, అసోం, బీహార్, ఛత్తీస్‌గఢ్, గోవా, గుజరాత్, హిమాచల్ ప్రదేశ్, జార?ండ్, కర్ణాటక, కేరళ, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, మేఘాలయ, ఒడిశా, పంజాబ్, రాజస్థాన్, తమిళనాడు, తెలంగాణ, ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్, పశ్చిమ బెంగాల్ అలాగే 3 కేంద్ర పాలిత ప్రాంతాలు ఢిల్లీ, పుదుచ్చేరి, చండీగఢ్ నుండి జైలు బృందాలు పాల్గొంటాయి. 184 మంది మహిళా సిబ్బందితో సహా 1,300 మందికి పైగా సిబ్బంది 36 ఈవెంట్లలో పోటీ పడనున్నారు. వృత్తిపరమైన పోటీలలో ప్రథమ చికిత్స, జైలు సంక్షేమ పథకాలు, వ్యాపార నమూనాలు, క్విజ్, వైద్య నైపుణ్యాలు మరియు కంప్యూటర్ పరిజ్ఞానం వంటివి ఉన్నాయి. క్రీడలు, లలిత కళల విభాగంలో షటిల్ బ్యాడ్మింటన్, వాలీబాల్, కబడ్డీ, బాస్కెట్‌బాల్, కరాటే, క్రావ్ మాగా, అథ్లెటిక్స్, నృత్యం, సంగీతం, పెయింటింగ్, వాయిద్య ప్రదర్శనలు ఉంటాయి. తెలంగాణ ఈ ప్రతిష్టాత్మక మీట్‌ను రెండవసారి నిర్వహిస్తుండటం గర్వకారణం, గతంలో 2015లో మొదటిసారిగా నిర్వహించింది. అహ్మదాబాద్, గుజరాత్‌లో 2022లో జరిగిన 6వ అఖిల భారత జైళ్ల డ్యూటీ మీట్‌లో తెలంగాణ ఓవరాల్ ఛాంపియన్‌షిప్‌ను గెలుచుకుని రాష్ట్రానికి పేరు ప్రఖ్యాతులు తెచ్చింది. ఈ మీట్‌కు మూడు నెలలుగా బ్యూరో ఆఫ్ పోలీస్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్, న్యూఢిల్లీ, భారత ప్రభుత్వ హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖతో కలిసి తెలంగాణ జైళ్ల శాఖ సన్నాహాలు చేస్తోంది. ఈ మీట్‌కు ముందు, డా. సౌమ్య మిశ్రా, ఐపీఎస్, డైరెక్టర్ జనరల్ ఆఫ్ ప్రిజన్స్ అండ్ కరెక్షనల్ సర్వీసెస్, తెలంగాణ, తో పాటు సీనియర్ అధికారులు తుది సన్నాహాలను సమీక్షించారు. అదనపు ఆకర్షణలుగా, ఈ మీట్‌లో మొదటిసారిగా అఖిల భారత టెక్నో ఎక్స్‌పో, జాతీయ జైలు ఉత్పత్తుల స్టాల్స్ ఏర్పాటు చేయబడ్డాయి. వీటిలో జైలు భద్రతా సాంకేతిక పరికరాలు, సాఫ్ట్‌వేర్ పరిష్కారాలు తోపాటు13 రాష్ట్రాల జైళ్ల ఉత్పత్తులు ప్రదర్శించబడతాయి. మూడు రోజుల ఈ కార్యక్రమంలో ప్రారంభ, ముగింపు వేడుకలు, పోటీలు, పతకాల ప్రదానం, తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించే సాంస్కృతిక సాయంత్రాలు ఉంటాయి. ముగింపు రోజున, రాష్ట్ర ఆతిథ్యానికి ప్రతీకగా సాంప్రదాయ బడా ఖానా (విందు) నిర్వహించబడుతుంది. హ్యాండ్లూమ్స్ అండ్ టెక్స్‌టైల్స్ డిపార్ట్‌మెంట్ ద్వారా చేనేత, హస్తకళల స్టాల్స్ సెప్టెంబర్ 8వ తేదీ నుండి 11వ తేదీ వరకు రాయితీలతో అందుబాటులో ఉంటాయి. పర్యాటక శాఖ కూడా ఒక స్టాల్‌ను ఏర్పాటు చేసి, పాల్గొనేవారికి రాయితీ ధరలలో ఒకరోజు మరియు సగం రోజు పర్యటనలను అందిస్తుంది. హైదరాబాద్‌లో ప్రసిద్ధి చెందిన ముత్యాలు కూడా విక్రయించబడతాయని నిర్వాహకులు తెలిపారు.












# భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి స్వాగత వేదికను సందర్శించిన బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్

**ఉప్పల్ -నవభూమి:** చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్, జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి కన్వీనర్ ఎల్లగొని ప్రకాష్ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్వాగత వేదికను సందర్శించారు.ఈ సందర్భంగా గీతా ప్రవీణ్ మాట్లాడుతూ ..11 రోజులపాటు విశేషంగా నిర్వహించిన వినాయక నవరాత్రి ఉత్సవాలు విజయవంతంగా ముగియడం ఆనందదాయకం. నిమజ్జనానికి బయలుదేరిన గణనాథులకు స్వాగత వేదిక ఏర్పాటు చేసి వారికి ఘన స్వాగతం పలుకుతూ, మండప నిర్వాహకులకు మంచినీళ్లు, పులిహోర పొట్లాలు అందిస్తున్న గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు నిజంగా అభినందనీయులు. భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ప్రతి సంవత్సరం ప్రత్యేకతను చాటుతూ ప్రజలందరినీ సంఘటితం చేసి ఐక్యతను చాటుతుంది. ఇలాంటి మహోత్సవం భాగ్యనగరానికి గర్వకారణం" అని అన్నారు.తదుపరి ఆమె వినాయక చవితి సందర్భంగా ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలుపుతూ 'విఘ్నాలను తొలగించే విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, సుఖశాంతులు, ఐశ్వర్యం కలగాలని మనస్ఫూర్తిగా



కోరుకుంటున్నాను. సమాజంలో ఐక్యత, సౌభ్రాతృత్వం, అభివృద్ధి కొనసాగాలని కోరుకుంటున్నాను" అని ఆకాంక్షించారు.ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, కమిటీ సభ్యులు రెడ్డి గారి దేవేందర్ రెడ్డి, ఈగ సంతోష్ ముదిరాజ్, కోకొండ జగన్,చిలుకూరి శ్రీకాంత్, విటల్, వినోద్, బొమ్మల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు

## సకల విఘ్నాలను నశింపచేసే విఘ్నాధిపతి ఆశీస్సులు అందరిపై ఉండాలి : బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్





**కుత్బుల్లాపూర్ – సెప్టెంబర్ 6:(నవభూమి ప్రతినిధి)** నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి బాచుపల్లి లోని లో రైసినియా స్మైయోన్ నందు నిర్వహిస్తున్న వినాయక నవరాత్రి వేడుకల కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగాహాజరైఆగణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... సకల విఘ్నాలను నశింపచేసే అధినాయకుడు విఘ్నాధిపతి ఆశీస్సులు అందరిపై ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, ఎన్ఎంసి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, మాజీ కార్పొరేటరర్ లు రాఘవేంద్ర రావు, రవి కిరణ్, పెద్దిరెడ్డి సుజాత, మాజీ ఆప్షన్ సభ్యులు ఏనుగుల అభిషేక్ రెడ్డి,నాయకులు విష్ణు, సంబశివా రెడ్డి, ప్రదీప్, రవీందర్ రెడ్డి, స్వామి,ముత్యాలు, దివాకర్ రెడ్డి, రైసినియా స్మైయోన్ అసోసియేషన్ సభ్యులు, అపార్ట్మెంట్ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## మిర్చి నాట్లు పరిశీలించిన కామేపల్లి ఏఓ

**కామేపల్లి,నవభూమి,సెప్టెంబర్ 6 :** కామేపల్లి మండలంలో ముమ్మరంగా మిర్చి నాట్లు కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో రైతులకు మిర్చి నాట్లలో అనుసరించాల్సిన మెలకులపై మండల వ్యవసాయ శాఖ అధికారి బి.తారా దేవి శనివారం క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించారు. పలు సూచనలు కూడా చేశారు.ఆరు వారాల వయసు గల మొక్కలను నాటుకోవాలని, ప్రొట్రేలు లలో నారు పెంచుకున్నట్లయితే నారు దృఢం గా పెరగడంతో పాటుగా నారు కుళ్ళు, పైరస్ తెగులు ఆశించే అవకాశం తక్కువగా ఉంటుందని తెలిపారు

## గణనాదులను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్



**కుత్బుల్లాపూర్ – సెప్టెంబర్ 6:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం పరిధిలోని 125 గాజులరామారం డివిజన్ లో వొక్షిత్ హిల్స్ వ్యూ, ఎండమూరి లేఔట్, కైలాస్ హిల్స్ కాలనీవాసుల ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ గణపతి పూజలో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ముఖ్యతిథిగా పాల్గోని గణనాథుడికి ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం వొక్షిత్ హిల్స్ వ్యూ, ఎండమూరి లేఔట్, కైలాస్ హిల్స్ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు మాజీ ఎమ్మెల్యేను శాలువాతో సత్కారించారు..ఈ కార్యక్రమంలో యువజన నాయకుడు సిఎచ్ బుచ్చిరెడ్డి, సాయి ప్రసాద్, సురేందర్, సోమిరెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, రవి, చందు, వెంకటేశ్వర్ రెడ్డి, రాజు, యాదన్న, సందేశ్ రెడ్డి, కొల్లు సందీప్, శ్రీకాంత్ రెడ్డి, సురేంద్ర, వేణు, గణేష్, సురేష్, రాము, శ్రీనివాస్ రెడ్డి గార్లతో పాటు తదితరులు పాల్గొన్నారు..

## సఫిల్ గూడ చెరువులో ఘనంగా జరిగిన గణేష్ నిమజ్జనోత్సవం



**మల్కాజిగిరి – నవభూమి ప్రతినిధి :** మల్కాజిగిరి సర్కిల్ పరిధిలోని సఫిల్ గూడ మినీ ట్యాంక్ బండ్, బండ చెరువులలో గణేష్ నిమజ్జనోత్సవం ఘనంగా జరిగింది. సాయంత్రం నుండి మందకొడిగా వచ్చిన గణేష్ విగ్రహాలు రాత్రి అయ్యే కొద్దీ భారీ సంఖ్యలో నిమజ్జనం అయ్యేందుకు నిర్వాహకులు విగ్రహాలను తరలించారు సఫిల్ గూడ మినీ ట్యాంక్ బండ్ మీద రెండు క్రేన్ సాయంతో గణేష్ విగ్రహాలను తరలించారు నిమజ్జనోత్సవం కోసం వచ్చే వినాయకుల విగ్రహాల కోసం ఏలాంటి అసౌకర్యం కలగకుండా డివిజన్ కార్పొరేటర్ శ్రవణ్ దగ్గరుండి పర్యవేక్షించారు. పోలీసులు కూడా ఆటు బండ చెరువు ఇటు సఫిల్ గూడ మినీ ట్యాంక్ బండ్ వద్ద పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసి గణేష్ విగ్రహాలు ప్రశాంతంగా నిమజ్జనం అయ్యేందుకు కృషి చేశారు

## మూసాపేటలో 33 అడుగుల భారీ వినాయకుని నిమజ్జనం

### రంగధాముని చెరువులో అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు





**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, సెప్టెంబర్ 6 :** వినాయక చవితి ఉత్సవాల ముగింపు సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గం, మూసాపేటలో ప్రతిష్ఠించిన నవ యువక యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలోని 33 అడుగుల భారీ వినాయక విగ్రహం నిమజ్జనం ఘనంగా పూర్తయింది. ఈ విగ్రహాన్ని క్రేన్ నెంబర్ 7 సహాయంతో రంగధాముని చెరువులో నిమజ్జనం చేశారు. వినాయక నవరాత్రుల సందర్భంగా ఏర్పాటు చేసిన ఈ భారీ విగ్రహాన్ని దర్శించుకునేందుకు చుట్టుపక్కల ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. నిమజ్జనానికి ముందు శోభాయాత్రను అంగరంగ వైభవంగా నిర్వహించారు. డప్పు వాయిద్యాలు, యువకుల నృత్యాలతో శోభాయాత్ర కన్నుల పండువగా సాగింది. వేలాది మంది భక్తులు యాత్రలో పాల్గొని గణనాథుడికి వీడ్కోలు పలికారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. స్థానిక యువకులు, నవ యువక యూత్ అసోసియేషన్ సభ్యులు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో కీలక పాత్ర పోషించారు.

## ఉప్పల్ గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో మహాగణనాధుని దర్శించుకున్న మందముల పరమేశ్వర్ రెడ్డి



**ఉప్పల్ –నవభూమి:** గణేష్ నవరాత్రుల సందర్భంగా ఉప్పల్ గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో గాంధీ బొమ్మ దగ్గర ఏర్పాటు చేసిన మహాగణనాధుని దర్శించి, ప్రత్యేక పూజలు నిర్వహించిన మందముల పరమేశ్వర్ రెడ్డి,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విఘ్నాలను తొలగించే ఆ విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని కోరుకుంటున్నాను అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప్పల్ గణేష్ ఉత్సవ సమితి నాయకులు ముస్కి ప్రభాకర్, మంద సుమన్ రెడ్డి, అన్‌రెడ్డి రాజీ రెడ్డి, పాలకుర్తి ప్రవీణ్, లింగాల ఐలేష్, వేణు మహంకాళి,సంతోష్, రామ్, బుచ్చిరెడ్డి,ప్రవీణ్, ప్రశాంత్ రెడ్డి, శ్రీదర్,విక్రమ్ గౌడ్, రాజేష్,లక్ష్మణ్, మేకల రాఘవేందర్ రెడ్డి, దీపు గౌడ్, చింటు కాలనీ అసోసియేషన్ సభ్యులు, వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గణపతిని దర్శించుకొని ప్రత్యేక నిర్వహించిన బిఆర్ఎస్ నాయకులు పుప్పాల భాస్కర్



**కుత్బుల్లాపూర్ – సెప్టెంబర్6: (నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం 130 సుభాష్ నగర్ డివిజన్ పరిధిలోని పైప్ లైన్ రోడ్ లో రమేష్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలలో ముఖ్యఅతిథిగా జిహెచ్ఎంసి డివిజన్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్, పుప్పాల భాస్కర్ అశోక్ , పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం కమిటీ వారు ఏర్పాటు చేసినటువంటి అన్న ప్రసాద కార్యక్రమానికి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు రాములు , శేఖర్ , రాము మల్లేష్ , నాయకులు తాటి రవికుమార్ ఇస్మాయిల్ నరేష్ ఉపేందర్ పాల్గొన్నారు.

## జి. లక్ష్మీనారాయణ రెడ్డికి బిజినెస్ ఎక్సలెన్స్ అవార్డు

**న్యూ ప్రీమియర్ టర్బో సర్వీస్‌కు టర్బో సర్వీస్ ఎక్సలెన్స్ అవార్డు పురస్కారం టర్బో ఇంజిన్ రిపేర్, జనరేటర్ రిపేర్, డైనమిక్ బ్యాలెన్సింగ్ వంటి టర్బో సేవలలో నాణ్యత, ఉత్తమ ప్రమాణాలకు గాను గుర్తింపు**





**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, సెప్టెంబర్ 6 :** సేవా రంగంలో విశేష కృషికి గాను, హైదరాబాద్ కు చెందిన న్యూ ప్రీమియర్ టర్బో సర్వీస్ సంస్థ 'టర్బో సర్వీస్ ఎక్సలెన్స్ అవార్డు తెలంగాణ' పురస్కారాన్ని అందుకుంది. రాజ్ న్యూస్ నిర్వహించిన 'బిజినెస్ ఎక్సలెన్స్ అవార్డు 2025' వేడుకలో భాగంగా ఈ పురస్కారాన్ని ప్రదానం చేశారు. హైదరాబాద్‌లోని హెచ్.ఐ.సి.సి. నోవోటెల్ లో సెప్టెంబర్ 5న జరిగిన ఈ కార్యక్రమంలో, న్యూ ప్రీమియర్ టర్బో సర్వీస్ ఛైర్మన్ జి. లక్ష్మీనారాయణ రెడ్డి(జి.ఎల్.ఎన్ రెడ్డి)ఈ ప్రతిష్టాత్మక అవార్డును ప్రముఖుల చేతుల మీదుగా అందుకున్నారు. టర్బో ఇంజిన్ రిపేర్, జనరేటర్ రిపేర్, డైనమిక్ బ్యాలెన్సింగ్ వంటి టర్బో సేవలలో సంస్థ అందించిన నాణ్యత, నిబద్ధత మరియు ఉత్తమ ప్రమాణాలకు గుర్తింపుగా ఈ పురస్కారం లభించింది. 2017లో స్థాపించబడిన న్యూ ప్రీమియర్ టర్బో సర్వీస్, కూకట్‌పల్లి లోని కేపీహెచ్‌బీ కాలనీ కేంద్రంగా, కేవలం కొన్ని సంవత్సరాలలోనే ఈ రంగంలో ప్రముఖ సంస్థగా ఎదిగింది. కస్టమర్ల సంతృప్తిని ప్రధాన లక్ష్యంగా పెట్టుకుని, నిపుణులైన సాంకేతిక నిపుణులతో అత్యుత్తమ సేవలను అందిస్తోంది. ఈ అవార్డు ప్రదానోత్సవం వ్యాపార రంగంలో ఉత్తమ ప్రతిభను కనబరిచిన అనేక సంస్థలు, వ్యాపారవేత్తలను సత్కరించేందుకు ఒక వేదికగా నిలిచింది. ఈ సందర్భంగా న్యూ ప్రీమియర్ టర్బో సర్వీస్ సంస్థను రాజ్ న్యూస్, విస్సా టీవీ ఛైర్మన్ అయిన ఎన్. లక్ష్మి రావు, థర్డ్ ఐ మీడియా హౌస్ ప్రై.లి. ప్రతినిధులు ప్రత్యేకంగా అభినందించారు. ఈ అవార్డు తమకు మరింత ఉత్సాహాన్ని ఇచ్చిందని, భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయి సేవలను అందిస్తామని జి. లక్ష్మీనారాయణ రెడ్డి ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# ప్రతి ఒక్కరికి దైవచింతన ఉండాలి

## లడ్డును కైవసం చేసుకున్న పెండ్లి మడుగు సత్తయ్య గౌడ్

### ఏడు నవరాత్రులు పూజ అందుకున్న లడ్డు ప్రసాదం ఎంతో ప్రత్యేకత పెండ్లి మడుగు సత్తయ్య గౌడ్




**రంగారెడ్డి జిల్లా నవభుమి ప్రతినిధి-** స్వామి వివేకానంద యూనియన్ అసోసియేషన్ మంటపంలో పెల్లిమడుగు సత్య గౌడ్ లడ్డూ వేలంలో పాల్గొని లడ్డును 37 వేలకు రూపాయలకు కైవసం చేసుకున్నారు. పెల్లి మడుగు సత్య గౌడ్ మాట్లాడుతూ లడ్డు తీసుకోవడంతో ఎంతో అదృష్టమని అన్నాడు, ఏడున్నవరాత్రులు పూజ అందుకున్న పవిత్రమైన లడ్డు తీసుకోవడం ఒక అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు అనంతరం లడ్డుతో ఊరేగింపుతో గృహములో కి చేరుకున్నారు. ప్రత్యేకమైన పూజలు నిర్వహించి గణనాధుని బాజా భజంత్రీలతో గణనాథుని శోభయాత్రను నిర్వహించారు, గ్రామంలో ఉన్న ప్రతి ఒక్కరికి ప్రసాదాలు పంచుకుంటూ గణనాధుని యొక్క నిమర్జనం పూర్తి చేశారున్నారు

# గణపతి వద్ద ఏర్పాటు చేసిన రోడ్డు వేలం పాటలో డైమండ్ యూత్ రు 70 వేలకు దక్కించుకోగా,రు.50 వేలకు లడ్డును పాడుకున్న ద్వారక యూత్




**మేడ్చల్ - సెప్టెంబర్ 6:(నవభూమి ప్రతినిధి)** ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలో బాలాజీ నగర్ లోని డైమండ్ యూత్ అసోసియేషన్, ద్వారక నగర్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతిష్టపన చేసిన శ్రీ విగ్నేశ్వర స్వామివారి లడ్డు వేలం పాట కార్యక్రమం లో డైమండ్ యూత్ లడ్డు 70.000/- రూపాయలు ద్వారక యూత్ లడ్డు 50.000/- రూపాయలకు కైలాసం చేసుకున్న ఘట్కేసర్ మాజీ సర్పంచ్ అబ్బసాని యాదగిరి యాదవ్ఈ కార్యక్రమంలో డైమండ్ యూత్, ద్వారక యూత్ అసోసియేషన్ సభ్యులు,పాల్గొన్నారు

# గణనాథున్ని దర్శించుకోని ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎంపి ఈటల రాజేందర్

**కుత్బుల్లాపూర్ - సెప్టెంబర్ 6:(నవభూమిప్రతినిధి)** నియోజకవర్గంలోని టిఫెన్ ఆర్ అపార్ట్మెంట్ సుచిత్ర లో ఏర్పాటు చేసిన వినాయక మండపాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించి గణనాధుడిని దర్శించుకున్న బీజేపీ మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు శ్రీ ఈటల రాజేందర్ బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి



# బతుకమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంకుషాపూర్‌లో కుట్టు, అల్లికలపై అవగాహన సదస్సు



**మేడ్చల్- సెప్టెంబర్ 6:(నవభూమి ప్రతినిధి)** స్వావలంబన దిశగా మహిళలకు సాధికారత కల్పించడానికి నైపుణ్యాలను పంచుకోవడం ఉత్తమ మార్గాలలో ఒకటి అని రాష్ట్ర మహిళా కమిషన్ కార్యదర్శి పద్మజ రమణ అన్నారు. బతుకమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంకుషాపూర్ లోని కేంద్రం వద్ద ముచుకుందఫౌండేషన్ఉపాధ్యక్షురాలు పిట్టల మంగ నేతృత్వంలో కుట్లు, అల్లికలు, చేతి వృత్తులపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఇంట్లో తమ అనేక బాధ్యతలను నిర్వహించడంతో పాటు, మహిళలు గౌరవంగా నేర్చుకోవడానికి, సంపాదించడానికి అవకాశానికి అర్హులని వివరించారు. దీనికి మద్దతుగా మహిళల బృందాన్ని ఆర్థికంగా స్వతంత్రులుగా చేసే ఆచరణాత్మక సామర్థ్యాలను పెంపొందడానికి శిక్షణ ఇవ్వగల నైపుణ్య కేంద్రాలను ప్రారంభించాలని అమే ప్రతిపాదించారు. ఈ కేంద్రం టైలరింగ్ మాత్రమే కాకుండా అనేక ఇతర సృజనాత్మక నైపుణ్యాలపై కూడా దృష్టి సారిస్తుందని చెప్పారు. ప్రారంభంలో మహిళలు సరళమైన దానితో ప్రారంభిస్తామన్నారు. ఇంట్లో పనులు చేసుకుంటూ, కుటుంబం చూసుకుంటూ రోజులు గడుపుతున్నాం. కానీ కుటుంబాన్ని చూసుకోవడం మాత్రమే కాదు, ఇప్పుడు మనకూ కొత్త అవకాశాలు నేర్చుకుని సంపాదించుకునే అవకాశాలు ఉన్నాయని పద్మజ రమణ తెలిపారు. ఇక్కడ మహిళలు, అమ్మాయిలు ఇద్దరూ కొత్త పనులు నేర్చుకుని, తాము ఇండిపెండెంట్ గా జీవించడానికి స్కిల్ సెంటర్లు ఉపయోగపడతాయన్నారు.

**మొదటగా గాజుల తయారు చేయడం**

బాంగిల్ మేకింగ్, ఆ తరువాత టైలరింగ్, చిన్నచిన్న చేతి కళలు, ఇతర ఉపయోగకరమైన పనులు కూడా నేర్పుకోవాలని ఆమే సూచించారు. ఈ కార్యక్రమం లో శిశు సంక్షేమశాఖ రిటైర్డ్ రీజినల్ జాయింట్ డైరెక్టర్ శారద, బతుకమ్మ ఫౌండేషన్ కార్యదర్శి మంజుల, ముచుకుంద ఫౌండేషన్ కార్యదర్శి ముచుకుంద, మాజీ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి, సామాజిక కార్యకర్తలు పిట్టల శ్రీశైలం, జీవన్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ కరుణాకర్, సభ్యులు కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ మండపాలను దర్శించుకొని పూజలు నిర్వహించిన మాజీ టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, సొంటిరెడ్డి పున్నారెడ్డి

**కుత్బుల్లాపూర్- సెప్టెంబర్ 6:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం 125 డివిజన్ గాజులరామారం, 129 సురారం డివిజన్ లో గల ద్వారకా నగర్ 2, అంబేద్కర్ నగర్ ,ఎన్టీఆర్ నగర్ 3, బేకరీ గడ్డ , ఎన్టీఆర్ నగర్, కైలాస్ హిల్స్ , యండమూరి లేఅవుట్, మోక్షిత్ ఎంక్లేవ్ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు అన్నదానం మరియు పూజా కార్యక్రమంలో పాల్గొనడం జరిగినది. పున్నారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలందరూ ఆయురారోగ్య అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని దేవుని కోరుకోవడం జరిగినది. తగు జాగ్రత్తలు తీసుకుంటూ నిమజ్జనం చేసుకొన వలసిందిగా సూచించడం జరిగినదిలి . ఈ కార్యక్రమంలో కాలనీ కమిటీ సభ్యులు కాలనీ కుటుంబ సభ్యులు, దండే రాజు , హర్భజన్ సింగ్, అన్వర్ ,శ్రీనివాస్ గౌడ్ ,జలీల్, పవన్, మరలింగ పాల్గొనడం జరిగినది





# బీహార్లో ఎన్నికలకై తప్ప జీఎస్టీ తగ్గింపు - పేద ప్రజలకోసం కాదు: సీపీఐ జాతీయ సమితి సభ్యులు యూసిఫ్ జిల్లా కార్యదర్శి మహేశ్




**కుత్బుల్లాపూర్ - సెప్టెంబర్ 6:(నవభూమి ప్రతినిధి)** గత వారం ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ జి ఎస్ టి స్లాబులను తగ్గించడం వెనుకాల బీహార్లో జరిగే ఎన్నికల దృష్టిలో పెట్టుకొని చేసిందే తప్ప ప్రజల పైన ప్రేమతో కాదని సిపిఐ జాతీయ సమితి సభ్యులు యూసఫ్,మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్ లు షాపూర్ నగర్ కార్యాలయం లో ప్రకటనలో పేర్కొన్నారు . ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఒక దేశం ఒక పన్ను అని ప్రగల్బాలు పలికి మోడీ ప్రభుత్వం జి ఎస్ టి తీసుకువచ్చి ప్రజల పైన భారం మోపి అన్ని నిత్యావసర వస్తువుల ధరలు పెరగటానికి కారణమైందని, అప్పటి వరకు లేని వసరువుల పై జి ఎస్ టి తీసుకువచ్చి నేడు జి ఎస్ టి తగ్గించామని జబ్బలు చర్చుకొని ఏదో ప్రజలకి సహాయం చేశామని చెప్పడం సిగ్గుచేటుకరమని అన్నారు.అదే విధంగా రేవంత్ రెడ్డి గత ప్రభుత్వంలో ప్రభుత్వ భూములు కబ్జా చేశారాని ప్రచారం చేస్తున్నారే తప్ప ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని,గత ప్రభుత్వ హయాంలో కబ్జాలు చేసినవారు నేడు కాంగ్రెస్ నాయకుల తో తిరుగుతున్నారని, ఇలాంటి సంఘటనలు కాంగ్రెస్ ప్రభుత్వానికి రేవంత్ రెడ్డి కి చెడ్డ పేరు వస్తుందని ఇప్పటికైన సిఎం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు.ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు నర్సింహా రెడ్డి,బక్కరి మల్లేష్, శ్రీనివాస్, మహేందర్,భీమేష్,రమేష్,కనకయ్య,మహేష్,మజ్జి గౌరీ,శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# గణపతులను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన బిజెపి నాయకులు, కార్పొరేటర్ రావుల శేషగిరి




**కుత్బుల్లాపూర్ - సెప్టెంబర్ 6:(నవభూమి ప్రతినిధి)** నియోజక వర్గం పరిధిలో గాజులరామారం డివిజన్ వోక్షిత్ హిల్స్ వ్యూ, కైలాస్ హిల్స్, బాలాజీ లేఔట్, హెచ్ ఏ ఎల్ కాలనీ, చింతల్ డివిజన్ న్యూ లాల్బహదూర్ నగర్, సూరారం డివిజన్ ఏ.పీ.ఐ.ఐ.సి కాలనీ, లక్ష్మీ నగర్ పరిధిలో పలు వినాయక మండపాలను దర్శించుకుని అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి తదితర నాయకులు

# ఏఐసిసి కార్యదర్శి, తెలంగాణ ఇంచార్జ్ సెక్రెటరీ పి.విశ్వనాథన్‌ను కలిసిన :ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్ - సెప్టెంబర్ 6:(నవభూమి ప్రతినిధి)** కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న పలు సంక్షేమ పథకాల గురించి చర్చించారు. సీఎం రేవంత్ రెడ్డి చేపడుతున్న కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లి ప్రచారం చేయాలని విష్ణునాథన్ కి శ్రీశైలం గౌడ్ సూచించినట్లు తెలిపారు.

## 7న ఎంజె ఫంక్షన్ హాల్‌లో పెన్షన్ దారుల సన్నాహక సదస్సు



**కుత్బుల్లాపూర్ - సెప్టెంబర్ 6:(నవభూమి ప్రతినిధి)** వికలాంగులు వృద్ధులు వితంతువులు ఒంటరి మహిళల చేయూత పెన్షన్దారుల చేయూత పెన్షన్ దారుల సన్నాహక సదస్సు ముఖ్య అతిథులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ మేడ్చల్ జిల్లా ఇన్చార్జ్ తిప్పారపు లక్ష్మణ్ మాదిగ మాట్లాడుతూ పెద్ద ఎత్తున పెన్షన్ దారులుతరలిరావాలనిపిలుపునిచ్చారు కళామండలి అధ్యక్షులు ఎన్ వై అశోక్ మాదిగ మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని రెండువేల పెన్షన్ కు గాను 4000 అలాగే వికలాంగులకు 6000 పెన్షన్ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఎం ఎస్ పి పార్టీ జిల్లా ఇంచార్జ్ కేశపాద రామచందర్ జిల్లా కో ఇన్చార్జ్ ముని రాతి అరుణ్ కుమార్ మాదిగ అధికార ప్రతినిధి సిల్వర్ శ్రీనివాస్ మాదిగ ఉపాధ్యక్షులు రాస మల్ల యాదగిరి మాదిగ ఇస్రం రమేష్ మాదిగ మాదిగ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు నడిమి దొడ్డి సలోమి మాదిగ తదితరులు పాల్గొన్నారు

## జనసేన వీర మహిళకు ఎన్నారై మహారాణా ఆర్థిక సాయం



**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, సెప్టెంబర్ 6:** క్యాన్సర్ చికిత్స పొందుతున్న జనసేన వీర మహిళ బొండాడ మహాలక్ష్మికి అమెరికాలో ఉంటున్న ఎన్నారై, జనసైనికుడు యడవల్లి మహారాణా భారీగా ఆర్థిక సహాయం అందించారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో మహారాణా తన కుటుంబ సభ్యులైన రేవు సునీల్ కుమార్, యడవల్లి మౌళిమ, రేవు ఆర్క ద్వారా మహాలక్ష్మి చికిత్స నిమిత్తం రూ. 5 లక్షల ఆర్థిక సహాయం అందజేశారు. కూకట్‌పల్లిలో జరిగిన ఈ కార్యక్రమంలో వీర మహిళా కోఆర్డినేటర్ అల్లం శెట్టి భాగ్యలక్ష్మి, కొల్లా శంకర్, అంజి, శేర్లింగంపల్లి వీర మహిళ నాయకురాలు ద్రాక్షాయిని, జూబ్లీహిల్స్ జనసేన నాయకుడు బండి కల్ల శ్యాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. మహారాణా చూపిన ఈ ఉదారత ఎంతో మందికి స్ఫూర్తినిస్తుందని, కష్టకాలంలో పార్టీ కార్యకర్తలకు అండగా ఉండాల్సిన అవసరాన్ని గుర్తు చేస్తుందని పేర్కొన్నారు.

## లక్షా 80 వేల రూపాయలకు లడ్డు కైవసం



**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 6 నవభూమి-):** శంషాబాద్ మండల పరిధిలోని మదనపల్లి గ్రామంలో ప్రతిష్టాపించిన వినాయకుని మండపంలో గణనాధుని లడ్డు వేలంపాటలో 1,80,000 లకు మాజీ ఉపసర్పంచ్ పి ఆంజనేయులు గౌడ్ కైవాసం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినాయకుని లడ్డూను తాను కైవసం చేసుకోవడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. ప్రతి కార్యక్రమంలో పూజా నిర్వహించే గణనాధుని లడ్డును తాను కైవసం చేసుకోవడం భగవంతుని కృపాగా భావిస్తున్నట్లు తెలిపారు. తాను నమ్మి వినాయకుని లడ్డూ తన వశం కావటం సంతోషంగా ఉందని తెలిపారు .ఈ కార్యక్రమంలో వినాయకుని కమిటీ సభ్యులు, గ్రామస్తులు ,పాల్గొన్నారు.

## తెలంగాణ విగ్రహాన్ని ఆవిష్కరించిన బిఆర్ఎస్ నాయకులు





**కుత్బుల్లాపూర్- సెప్టెంబర్ 6:(నవభూమిప్రతినిధి)** నియోజకవర్గంలోని జీడిమెట్ల డిపో ఎదురుగా తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసిన సమయంలో జేఏసీ ఆధ్వర్యంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ప్రతిష్టించారు., గడచిన నిన్న రాత్రి రెండు గంటల సమయంలో గుర్తు తెలియని బస్సు డ్రైవర్ నిర్లక్ష్యంగా డ్రైవ్ చేయడంతో విగ్రహాన్ని ఢీకొట్టి, తెలంగాణ తల్లి విగ్రహం దిమ్మె పూర్తిగా ధ్వంసమైంది ఈ విషయం తెలుసుకున్న వెంటనే 130 డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పోలే శ్రీకాంత్ బీఆర్ఎస్ పార్టీ విప్ హ్యాట్రిక్ ఎమ్మెల్యే శ్రీ కేపీ వివేకానంద కి సమాచారం అందించారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు జిహెచ్ఎంసి డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్ , పోలే శ్రీకాంత్ , రుద్ర అశోక్ కార్యకర్తలతో కలిసి సంఘటన స్థలానికి చేరుకొని పరిస్థితులను పరిశీలించారు. అనంతరం జీడిమెట్ల పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు నమోదు చేశారు.ఎమ్మెల్యే సిఐ గడ్డం మల్లేష్ చొరవతో సంబంధిత యజమాని తక్షణమే విగ్రహాన్ని పునర్ప్రతిష్ట చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో నాయకులు గుబ్బల లక్ష్మీనారాయణ, రవికుమార్ , ఇస్మాయిల్ గారు, శేఖర్ పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజలకు విజయ మార్గం చూపేవాడు వినాయకుడు: బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**కుత్బుల్లాపూర్ - సెప్టెంబర్ 6:(నవభూమి ప్రతినిధి)** నిజాం పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి నిజాంపేట్ లోని 26వ డివిజన్ లో మధుర నగర్ కాలనీ అష్టలక్ష్మి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం నందు నిర్వహిస్తున్న వినాయక నవరాత్రి వేడుకల కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై ఆ గణనాధుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కష్టాలను తొలగిస్తూ మనకు విజయ మార్గం చూపేవాడు వినాయకుడు అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, ఎన్ఎంసి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, మాజీ కార్పొరేటరర్ లు రాఘవేంద్ర రావు, రవి కిరణ్, పెద్దిరెడ్డి సుజాత, నాయకులు విష్ణు, సంబశివా రెడ్డి, స్వామి,ముత్యాలు, దివాకర్ రెడ్డి, జశ్వంత్ రెడ్డి,మేకల మధుసూదన్ సంక్షేమ సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## గణపతిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ డిసిసి అధ్యక్షులు కెఎం ప్రతాప్



**కుత్బుల్లాపూర్-సెపెంబర్ 6:(నవభూమి ప్రతినిధి)** నియోజక వర్గం పరిధిలోని సిపిఆర్ కాలనీలో గల గణేష్ టవర్స్ లో, కత్బుల్లాపూర్ గ్రామంలోని జై భీమ్ యూత్ అసోసియేషన్ వారు ఏర్పాటు చేసిన వినాయక మండపాల వద్ద, వారి ఆహ్వానం మేరకు ముఖ్యఅతిథిగా రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు,కె.యం. ప్రతాప్ విచ్చేసి విఘ్నేశ్వరునికి ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించి, అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గణేష్ టవర్స్ సంక్షేమ సంఘం అధ్యక్షులు విజయ్ గుప్తా, జై భీమ్ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు చిట్యాల చందర్, సుక్కమ్మ, అభిలాష్ గౌడ్, సంక్షేమ సంఘాల సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## విఘ్నేశ్వరుని ఆశీస్సులు అందరిపై ఉండాలి



**కుత్బుల్లాపూర్ - సెప్టెంబర్ 6:(నవభూమి ప్రతినిధి)** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి నిజాంపేట్ మున్సిపల్కార్పొరేషన్ లోని శ్రీనివాస నగర్ కాలనీ పార్కు నందుబాలాజీకాలనీనందువినాయకుని మండపాలు దర్శించుకుని ప్రత్యేక పూజలో పాల్గొని అనంతరం అన్నదాన కార్యక్రమాలలోపాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు, కాలనీవాసులు భక్తులు పాల్గొన్నారు

## పెంపుడు కుక్కలకు యాంటీ రాబిన్స్ వాక్సిన్ తప్పని సరి వేయించాలి

**కుత్బుల్లాపూర్ - సెప్టెంబర్ 6:(నవభూమి)** కొంపల్లి పురపాలక సంఘం బ్లూ క్రాస్ ఆఫ్ హైదరాబాద్ వారి సహకారంతో యాంటీ రాబిస్ ప్రోగ్రాం నిర్వహించబడింది . తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన వందరోజుల కార్యక్రమంలో భాగంగా ఈరోజు నిర్వహించిన ఆంటీ రాబిస్ ప్రోగ్రాం లో బ్లూ క్రాస్ ఆఫ్ హైదరాబాద్ వారు కొంపల్లి నివాసుల పెంపుడు కుక్కలకు యాంటీ రాబిస్ వ్యాక్సిన్లు ఇవ్వడం జరిగింది.కొంపల్లి పురపాలక సంఘం కమిషనర్ ఎన్ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించబడ్డ ఈ కార్యక్రమంలో బ్లూ క్రాస్ ఆఫ్ హైదరాబాద్ నుండి కొంపల్లి సెంటర్ డైరెక్టర్ ఆర్ ఎస్ కుమారి బ్లూ క్రాస్ సిబ్బంది పాల్గొనడం జరిగింది మన రాష్ట్రం రాబిస్ ఫ్రీ తెలంగాణ గా మారడానికి ప్రజలు తమ వంతుగా తమ పెంపుడు కుక్కలకు యాంటీ రాబిస్ వ్యాక్సినేషన్ తప్పనిసరిగా ఇప్పించవలసిందిగా కమిషనర్ పుర ప్రజలను కోరడం జరిగిందిఈ కార్యక్రమంలో శానిటేషన్ ఇన్స్పెక్టర్ జానీ ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ రాఘవాచారి ఇతర పురపాలక సిబ్బంది పాల్గొనడం జరిగింది



